18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | పేజీలు 13

## హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచుతాం

### రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**జీడిపల్లి రిజర్వాయర్ ను పరిశీలించిన మంత్రి**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ వద్దనున్న పంప్ హౌస్ ను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయలసీమలో ఇరిగేషన్ వ్యవస్థ అంతా నిర్వీర్యమై 20 సంవత్సరాల వెనక్కి వెళ్లిన పరిస్థితి ఉందన్నారు. దానికి ఉదాహరణగా హంద్రీనీవాని మనం చూస్తున్నామని, ఆరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 3,850 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో హంద్రీనీవా ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టి, దీనికి మచ్చుమర్రిని సమాంతరంగా నిర్మాణం చేసి రాయలసీమలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి హంద్రీనీవా ద్వారా తాగు, సాగునీరు అందించాలనే ఆలోచనతో పని చేశారన్నారు.

మిగతా 3లో

- పెట్టుబడి కూడా రాని పరిస్థితి
- పశుగ్రాసం కూడా దొరకడం కష్టం అంటున్న రైతులు
- ఎండిపోతున్న వేరుశనగ పంట

కనికరించని వానదేవుడు | వెంటాడుతున్న వర్షాభావం | దయనీయంగా రైతన్నల పరిస్థితి

## వాన జాడ కోసం ఆకాశం వైపు చూస్తున్న రైతన్న





2022 ఖరీఫ్ లో భారీ వర్షాలకు పంటలు మునిగి పోయాయి. 2023లో తొలుత వర్షాలు పడ్డాయి. పంటలు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు తీరా చేతికి వచ్చే సమయంలో వరుణుడు ముఖం చాటేసాడు. పంటలు నిలువునా ఎండిపోవడంతో రైతులు వాటిని తొలగించు కున్నారు అప్పుల పాలయ్యారు.

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :**

ప్రస్తుతం అరకొర వర్షంతో పంటలు పెట్టారులో వరదలు వస్తున్నాయి అయినా ఇక్కడ మాత్రం వానజడ కనపడలేదు పంటలు ఎండిపోతున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో వర్షం పడకపోతే తొలగించుకోవాల్సిందే అంటూ అన్నదాత ఆకాశం వైపు వానదేవుడు కోసం ఎదురుచూస్తున్నాడు. సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలంలో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడి వాగులు వంకలు పొర్లుతుంటే



చిలుమత్తూరు మండల కేంద్రంలో వాన జాడ కనబడలేదు రైతన్నలు ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన మొక్కజొన్న, వేరుశనగ, కంది, రాగి పంటలు ఎండిపోతున్నాయి రైతన్నలు ఆవేదన

వ్యక్తం చేస్తున్నారు కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన చిలమత్తూరు మండల కేంద్రానికి సాగునీరు వనరులు లేవు ఖరీఫ్ వర్షాధార పంటలే రైతన్నల కు ఆధారం దశాబ్దాలుగా అతివృష్టి అనావృష్టి కారణంగా వేరుశనగ పంటతో తీవ్రంగా నష్టపోతు న్నారు గత్తేదారు వేరుశనగ మొక్కజొన్న పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు కురకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. పశు గ్రాసం కూడా దొరకడం చాలా కష్టం ఖరీఫ్ సీజన్లో వర్షాలు బాగా పడడంతో రైతులు అప్పులు

మిగతా 3లో



## ఘనంగా అనంత అర్బన్ బ్యాంక్ 108వ మహాజన సభ

**ఖాతాదారుల సొమ్ముకు మేము ఎల్లవేళలా కాపలాదారులం.. : చైర్మన్ డాక్టర్ జె .ఎల్ .మురళీధర్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సుభాష్ రోడ్ అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో ఆదివారం 108వ మహాజనసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జే.ఎల్.మురళీధర్ అధ్యక్షతన వహించగా వైస్ చైర్మన్ వెంకటాద్రి గోల్డ్ బాష పాలకవర్గ సభ్యులు బ్యాంకు సీఈవో ఎం విజయభాస్కర్ పాల్గొని 2023 24 సంబంధించిన వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఇది సామాన్యుల బ్యాంక్ ఈ బ్యాంకులో పేద మధ్యతరగతి కుటుంబాలకు అనేక వ్యాపార గృహ రుణాలు అందించామని, భవిష్యత్తులో కూడా పేదవాడు సొంత ఇంటి నిర్మాణం కోసం మా బ్యాంకు గడప తొక్కిన వెంటనే సత్వరమే గృహ

మిగతా 3లో

## ఫుడ్ సేఫ్టీలో డ్రైవర్ హల్ చల్






నోటీసు వెనుక డ్రైవర్ పేరు అతని నెంబర్

నోటీసుల వెనుక అనధికార వ్యక్తి ఫోన్ నెంబర్

- ఎలాంటి లావాదేవీలకైనా సంప్రదించండి
- కారు డ్రైవర్ అనధికారి అవతారం

ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో ఇతనే కీలకం

## ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో నకిలీ లీలలు!






అనంతపురం జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో నకిలీ వ్యక్తి హల్చల్ చేస్తున్నాడు. ఏకంగా ఫుడ్ సేఫ్టీ కార్యాలయానికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు కావాలన్నా తనను సంప్రదిస్తే చాలు మొత్తం వ్యవహారాన్ని చక్కబెడతానంటూ అవతారం ఎత్తాడు. ఏకంగా ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలోని అధికారులే అతనిని సంప్రదించండి అని చెబుతున్న వైనం బయటపడింది. ఫుడ్ సేఫ్టీ వ్యవహారంలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించక పోయినా ఇష్టానుసారంగా వ్యవహరించినా ఏమి ఢోకా లేదు అన్నీ నేనే చూసుకుంటానంటూ ఆ వ్యక్తి పూర్తి భరోసాని కల్పిస్తున్నాడు.

**అనంతపురం మేజర్ న్యూస్**

04





## రోడ్డు ప్రమాదంలో స్నేహితులు మృతి

- మృత్యువులోనూ వీడని స్నేహబంధం
- దయ్యాలకుంటపల్లి వద్ద ఘటన
- మృత్యువాత పడిన నలుగురు స్నేహితులు
- హృదయ విదారకంగా ఘటన

**అనంతపురం క్రైం/ బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్ :**

జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి రేకులకుంట గ్రామాల మధ్యలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకున్న రోడ్డు ప్రమాద సంఘటనలో నగరంలోని స్టాలిన్ నగర్ కు చెందిన నలుగురు స్నేహితులు మృత్యువాత పడిన హృదయ విధారకమైన సంఘటన చోటుచేసుకుంది. నగరంలోని స్టాలిన్ నగర్ కు చెందిన నలుగురు స్నేహితులు ఇన్నోవా కారులో నార్పల రోడ్డు వైపుకు వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగర పరిధిలోని స్టాలిన్ నగర్ కు చెందిన ముస్తాక్ వలి(18) తన స్నేహితులు ఓ పవన్ కుమార్ (26), పవన్ (18) శ్రీనివాసులు (25) వీరితోపాటు పవన్ తమ కారుతో

మిగతా 2లో



## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు భరద్వాజ గోత్రం శ్రీశ్రీ రమణిబాబా ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమునకు వారి శిష్యులు సరళ, మోహన్ రెడ్డి, శ్రీవాణి, విజయభాస్కర్ రెడ్డి సహకరించారన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, రవికుమార్ మణిదీప్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## ధర్మవరంలో చోరీ

**-రూ.3.50లక్షల నగదు, 4-50 తులాల బంగారం అపహరణ**

ధర్మవరం మేజర్ న్యూస్: : పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. వన్టైన్ పోలీసులుతెలిపిన వివరాల మేరకు... లక్ష్మీచెన్నకేశవపురంకు చెందిన బాబు అనే వ్యక్తి శనివారం కుటుంబ సభ్యులతో కలిసి పులివెందులలోని బైరవ గుడికి వెళ్లాడు. ఇదిగమనించిన గుర్తుతెలియని దొంగలు బాబు ఇంటి తాళాలను పగలకొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను పగలకొట్టి అందులో ఉన్న రూ. 3. 50లక్షల నగదు తోపాటు నాలుగున్నర తులాల బంగారం, ఇన్వర్టర్ను అవహరిం చారు. ఆదివారం ఉదయం బాబు ఇంటి పక్కనే ఉన్న బందువులు ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఉండటంతో అనుమానం వచ్చి ఇంటిలోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్టుబావించి ఇంటి యజమానికి పోన్ చేసి సమాచారం అందించారు. ఇంటిలో ఏవైనా డబ్బులు, బంగారం ఉన్నాయా అని అడగ్గా డబ్బు, బంగారంఉన్నట్టు తెలిపారు.. దీంతో బంధువులు వన్టన్ పోలీసులకు సమాచారం అందించారు. దీం తో టూటౌన్ సీఐరెడప్ప, పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు.అనం తరం క్లూస్టం వచ్చి వేలిముద్రలు సేకరించారు. అనంతరంఇంటి యజమాని బాబు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

**ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం గడే హొతూరు, చిన్న హొతూరు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం ప్రాణాంతకం కాదని, జ్వరం సోకిన ఒక వ్యక్తికి మాత్రమే ప్రమాదమని తెలిపారు. డెంగ్యూ జ్వరంతో ఎవరికి ఎలాంటి ఆందోళన వద్దని, డెంగ్యూను సాధారణ దగ్గు, జలుబు, జ్వరంగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. ప్లేట్ లెట్ ల సంఖ్య అన్ని సాధారణ వైరస్ జ్వరాలతో పాటు నీళ్ల విరోచనాలు, రక్తహీనత బాధితుల్లో, దీర్ఘకాలిక వ్యాధుల్లో కూడా తగ్గుతాయని గుర్తు చేశారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొన్న ప్రాంతాల్లో పొడి సున్నం, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. మలేరియా వర్కర్ల చేత దోమల నియంత్రణకు అబ్బేట్ ద్రావణాన్ని స్ప్రేయింగ్ చేయించారు. గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామంలో కక్షలకు కార్పణ్యాలకు తెర లేపితే

## చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం

**కళ్యం గ్రామంలో కార్డెన్ సెర్చ్ లో భాగంగా ప్రజలకు గ్రామ సభ నిర్వహించి హెచ్చరించిన రాయదుర్గం గ్రామీణ సీఐ**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : శాంతియుతంగా ఉండే గ్రామంలో కొందరు రెండు వర్గాలుగా విడిపోయి అల్లర్లకు, కక్షలకు, కార్పన్యాలకు అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం గ్రామీణ సిఐ కే వెంకటరమణ హెచ్చరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదివారం హీరేహాళ్ మండలంలోని కళ్యం గ్రామంలో కాటన్ సెర్చ్ లో భాగంగా అనుమానిత ఇళ్లల్లో సోదాల నిర్వహించారు. కక్షిదారులు, ప్రశాంతంగా ఉండే వాతావరణంలో గ్రామం గ్రామంలోకి రెండు వర్గాలుగా విడిపోయి ఇటీవలే జైలుకు కోరడం జరిగిందని కనుక ప్రజలు గమనించి ఎవరు పనులు వాళ్ళు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు, గ్రామంలో చిచ్చు పెట్టే, ప్రయత్నం చేసి కక్షలకు కార్పన్యాలకు తెర లేపితే చెప్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటరమణ ప్రజలకు వివరించారు. డి హీరేహల్ మండలం కల్యం గ్రామములో సర్కిల్ సిబ్బంది అందరితో కలసి కార్డన్ అండ్ సర్చ్ చేసి పాత కేసులలో నేరస్తులు, అక్రమ మద్యం అమ్మిన నేరస్తులు, అనుమానితులు ఇల్లు, పరిసర ప్రాంతాలు, వాహనాలు చెక్ చేయడం జరిగింది. ఈ మధ్య గ్రామములో రెండు వర్గాలుగా ప్రజలు విడిపోయి గొడవ పడి కొట్టుకోవడం తో జైలుకు కు కూడా పోయారు. కాబట్టి ప్రజలని హెచ్చరించడం జరిగింది. గ్రామములో శాంతియుతంగా వుండాలని ఏదైనా సమస్య వస్తే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలి తప్ప వేరే రకంగా పోకూడదు అని సూచించడం జరిగింది. ఇందులో బాగంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఎస్సైలు గురు ప్రసాద్ రెడ్డి, నబి రసూల్, ఈశ్వరయ్య,, నాగ మధు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం ఓ ప్రజా పోరాట యోధుణ్ని కోల్పోయింది

**దివంగత కామ్రేడ్ సీతారాం ఏచూరి... ప్రత్యేక సంచిక ఆవిష్కరణ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతితో దేశం ఒక గొప్ప పోరాట యోధున్ని కోల్పోయిందని, కామ్రేడ్ ఏచూరి మరణం కమ్యూనిస్టు కార్యకర్తలు తీరని శోఖాన్ని మిగిల్చిందని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ప్రజాశక్తిలో వెలువడిన దివంగత కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రత్యేక సంచిక ను సిపిఎం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ దివంగత కామ్రేడ్ తొలి నుంచి కార్మిక, కర్షక బడుగు, బలహీన వర్గాల పక్షాన చేసిన పోరాటాలను అందులో ప్రచురించినట్లు తెలిపారు. ఆయన తుది శ్వాస వరకు చేసిన అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలను ప్రత్యేక కథనంలో పొందుపరిచినట్లు చెప్పారు. సిద్ధాంతానికి కట్టుబడిన ఏచూరి అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీల నుంచి స్నేహితులని పొందగలిగారని, ప్రజా సమస్యలపై లోతైన అవగాహన, ప్రజలతో నిరంతర సంబంధాలు ఆయన సొంతమని గుర్తు చేశారు. దశాబ్దాల కాలంగా కమ్యూనిస్టు సిద్ధాంతాల వ్యాప్తికి అలుపెరుగని పోరాటం చేసి, సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషిచేసిన ఆయన మృతితో అరుణ జ్యోతి ఆరిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సీనప్ప, కుమ్మరి వెంకటేశులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా సీన, అబ్బాస్, తెదేపా నాయకులు తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ నిషేధిద్దాం...

## పర్యావరణాన్ని కాపాడుదాం

**వజ్రకరూరులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని, ప్లాస్టిక్ వినియోగానికి మనందరం దూరంగా ఉండాలని వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రావు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఆరో రోజు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికరమని తెలిపారు. అన్ని రకాల వ్యాపార సముదాయాల్లో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు జరపరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పారిశుద్ధ కార్మికుల చేత మురికి కాలువల వెంబడి పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదరాన్ని తొలగించి వాటిని శుభ్రం చేయించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది హరినాథ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో

## స్నేహితులు మృతి



▸▸ మొదటి పేజీ తరువాయి



నగర పరిధిలో ఉన్న రెస్టారెంట్లో జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం కారు యజమాని అయిన పవన్ ను స్టాలిన్ నగర్ లో వదిలి ఎవరికి వారు ఇళ్లకు చేరారు. అనంతరం ముస్తాక్వలి, పవన్ కుమార్, పవన్, శ్రీనివాసులు శనివారం అర్ధరాత్రి సమయంలో మరోసారి వేడుకలు జరుపుకుందామని పవన్ వద్ద తెలిపారు. దీంతో అతను నిరాకరించారు. వారు నలుగురు తాము నగర పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వరకు వెళ్లి వస్తామని కార్ తీసుకెళ్లారు. కానీ వారు నార్పల రోడ్డు వైపుకు వెళుతుండగా రేకులకుంట దయ్యాలకుంటపల్లి గ్రామాల మధ్య ఎదురుగా వచ్చిన లారీ మృత్యువుగా మారింది. వేగంగా ఢీకొన్న సంఘటనలో కారు పూర్తిగా నుజ్జునుజ్జుగా మారింది. లారీ ముందు టైర్లు కూడా ఊడిపోయాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో ముస్తాక్ వలి తో పాటుగా అతని స్నేహితులు పవన్ కుమార్ పవన్ శ్రీనివాసులు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో విషయాన్ని కారు ఓనర్ అయిన పవన్ కు వివరించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న వారు మృతులు నగర పరిధిలోని స్టాలిన్ నగర్ కు చెందినవారుగా గుర్తించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చురీకి తరలించారు. వీరంతా స్నేహితులు కాగా వివిధ వర్గాలుగా జీవనాలు సాగిస్తూ జీవనం గడుపుతున్నారు. రోడ్డు ప్రమాదం వారి కుటుంబాలను ఛిద్రం చేస్తుందని వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వారికి అండగా ఎవరు ఉంటారంటూ ప్రశ్నించారు. జన్మదిన వేడుకలలో పాల్గొని ఇలా మృత్యువాత పడతారా అంటూ వారి పురోదనలు మిన్నంటాయి. రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లను అడిగి తెలుసుకున్నారు. మృతికి గల కారణాలను ఆయన పరిశీలించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**

**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధికి చెందిన నలుగురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతులు తెలుగుదేశం పార్టీకి చెందిన సానుభూతిపరులు అని తెలియడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. మృతుల కుటుంబాలతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. అదే విధంగా పోస్టుమార్టంను త్వరితగతిన పూర్తి చేసి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందించాలని వైద్యులు శంకర్ నాయక్ ను కోరారు.

# గుట్టుచప్పుడు కాకుండా మార్చేశారు!!

**- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నాణ్యతకు తిలోదకాలు**

**- పెద్దల సమక్షంలో వ్యవహారం - పట్టించుకోని ఉన్నతాధికారులు**

**- నిద్రావస్థలో అధికార యంత్రాంగం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన నేటి దినపత్రిక సూర్య లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు అనే శీర్షిక ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లైట్లకు సంబంధించి కథనాన్ని ప్రచురించాం. దీంతో ఏపీఎంఎస్ఐడిసి అధికారులు గుట్టు చప్పుడు కాకుండా లైట్లను మార్చి చేతులు దులుపుకున్నారు. సాధారణంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో కూడిన లైట్లను ఏర్పాటు చేసి టెండర్ల ద్వారా మొత్తం వ్యవహారాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ వాటిని పాటించకుండా సంబంధిత వ్యవహారానికి సంబంధించిన ఓ ఉన్నతాధికారి తానే కాంట్రాక్టర్ అవతారం ఎత్తి మొత్తం వ్యవహారాన్ని చెక్కబెట్టాడు. దీంతో లైట్లను ఏర్పాటు చేసిన వారంలోపే అవి పూర్తిగా చెడిపోయాయి. ఈ అంశానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీంతో ఆసుపత్రికి సంబంధించి ఆసుపత్రిలో మరమ్మతులకు గురైన లైట్లు ఎలాంటి విషయం బయటికి రాకుండా గుట్టు చప్పుడు కాకుండా మార్చేశారు. నాణ్యతకు తిలోదకాలను వదిలినదే కాకుండా తన కాంట్రాక్టు వ్యవహారం బయటపడుతుందనే ఉద్దేశంతో ఎవరికీ తెలియకుండా అత్యంత చాకచక్యంగా మార్చేశారు.

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎందుకింత నిర్లక్ష్యం?**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం వ్యవహారం అత్యంత దుర్భరంగా మారింది. పర్యవేక్షించాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తుండడంతో వరుస కథనాలు ప్రచురిస్తున్న వారిలో ఎలాంటి చలనం రావడం లేదు. ఇటీవల కాలంలో చోటు చేసుకున్న అనేక సంఘటనలకు సంబంధించి వరుస కథనాలు ప్రచురిస్తే వాటిపై కనీస స్పందన కూడా రావడం లేదు. జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు సైతం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఉద్యోగులు కాస్త కాంట్రాక్టర్ అవతారం ఎత్తుతున్నారు. వారు అంతా తామే అని భావించి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యతలేని మెటీరియల్ ను వాడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత





దుర్భరమైన పరిస్థితి నెలకొని ఉన్న అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు.

**తిలాపాపం తలా పిడికెడు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అక్రమ ఆర్జనకు నిలయంగా మారింది. ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులకు సంబంధించి ఏపీ ఎం ఎస్ ఐ డి సి వారు పూర్తి నాణ్యత ప్రమాణాలను పాటించి వాటి ఆధారంగా పనులు చేయాల్సి ఉంది. కానీ నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు వదిలి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. దీంతో ఈ వ్యవహారంలో అధికారుల హస్తం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో ఉన్నతాధికారులకు సంబంధించి ఎవరికి అందే మామూలు వారికి అందుతుందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఏకంగా అత్యంత నాణ్యత కలిగిన క్రాప్టన్ లైట్లను మార్చి ఏజస్ అనే సాధారణమైన కంపెనీకి సంబంధించిన లైట్లు వాడారని వీటికి సంబంధించి ఎలాంటి నాణ్యత కలిగినవి అనే అంశాలను పక్కన పెట్టారు. వీటి కొనుగోలు లోను భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన అధికారి ఈ మొత్తం వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారని దీంతో ఎవరికి అందాల్సిన మామూలు వారికి అందాయి అంటూ తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కథనాలు ప్రచురిస్తున్న నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నాణ్యత ప్రమాణాలతో వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ దాతృత్వం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మురడి గ్రామానికి చెందిన హెచ్ . తిమ్మప్ప అను వ్యక్తి అనారోగ్య కారణంగా ఆదివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ సభ్యుడు, తలారి గంగాధర్ తమ వంతు సహకారం గా మట్టి ఖర్చులకు 5000 రూపాయలు మృతుని కుటుంబానికి ఎంపీటీసీ దాతృత్వం అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబంలో కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న తిమ్మప్ప మృతి చెందడంతో నివాళులర్పించి , కుటుంబానికి ఎంపీటీసీ సభ్యుడు గంగాధర్ తమ వంతు సహకారంగా మృతుని కుటుంబానికి బాసటగా నిలిచాడు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు డీలర్ చెన్న వీర, పరమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల్లో భగీరథుడి విగ్రహ ప్రతిష్ట

**నూతన సంఘం ఏర్పాటు**



**పామిడి. మేజర్ న్యూస్ :** పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన మండల ఉప్పర కులస్తుల సమావేశంలో సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శ్రీసాయి ఆసుపత్రి అధినేత చిలకల రాజగోపాల్,ఉపాధ్యక్షులుగా రాఘవ, సూరి,పక్కా ఓబిళేసు, పట్టణ ఉపాధ్యక్షుడుగా లీలా మనోహర్, గౌరవ అధ్యక్షులుగా శ్రీధర్, వెంకటనారాయణ,ఓబిళేసు, మాజీ సర్పంచ్ మస్తానయ్య,రైల్వే కొండయ్య, కార్యదర్శులుగా రామకృష్ణ, గురుదాస్,సుంకిరెడ్డి, హరి, ధనుంజయ, ఓబుళపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు చిలకల రాజ్.గోపాల్ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కులస్తులకు, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపుతూ మండల కేంద్రమైన పామిడి పట్టణంనందు వందరోజుల్లో నూతనంగా భగీరథుడు విగ్రహాన్ని మన గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం సహకారంతో ఆయన చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టతను ఏర్పాటు చేసుకుందామన్నారు ,కులస్తులందరూ తోడ్పడాలని సభాముఖంగా హామీ ఇచ్చారు. అందుకు సభా ప్రాంగణమంతయూ జైజై ధ్వనులతో మారుమ్రోగింది.

# రెండవ రోజు కొనసాగిన డాక్టర్ల నిరసన దీక్ష

**జీవో నెంబర్ 85 ని వెంటనే రద్దు పరచాలి**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ 85 కి వ్యతిరేకంగా అనంతపూరు జిల్లాలో 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు గత ఆరు రోజులుగా తమ విధులను బహిష్కరించి తమకు వ్యతిరేకంగా ఉన్న జిఓ నంబర్ 85 ని రద్దు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో జిల్లాలోని 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 110 మంది ప్రభుత్వ వైద్యులు పాల్గొని జీవో నెంబర్ 85 రద్దు చేయాలని మరియు ఇతర సమస్యలైనటువంటి టైం బాండ్ ట్రైబల్ మరియు ప్రమోషన్లు , ట్రైబల్ మరియు ఎఫ్ డి పి అలవెన్స్ కొరకు మరియు 2020 బ్యాచ్ నోషనల్ ఇంక్రిమెంట్ కొరకు జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రం నందు తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తపరిచారు. ఈ నిరసన కార్యక్రమానికి వైద్య శాఖ వివిధ సంఘాలు మద్దతు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు ఒప్పుకునే వరకు చేస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా అనంత అర్బన్ బ్యాంక్ 108వ మహాజన సభ

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్మాణానికి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతామని అనంతలో జాతీయ బ్యాంకులకు దీటుగా ఈ అర్బన్ బ్యాంక్ తమ సేవల ద్వారా అనంత జిల్లా ప్రజల మన్నలను పొందుతుందని బలమైన పాలకవర్గం సత్వరమే స్పందించే సిబ్బందితో మేము బ్యాంకు అభివృద్ధిలో అహర్నిశలు శ్రమిస్తూ అనంతపురం అర్బన్ బ్యాంకును జిల్లాలో నే కాకుండా రాష్ట్రంలో అగ్ర గ్రామీగా నిలవడానికి శ్రమిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మరొక ఐదు బ్రాంచ్ లను ఏర్పాటు చేస్తామని అనంతపురం అర్బన్ బ్యాంక్ సేవలు జిల్లా నలమూలల అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బి.రమణయ్య, పి.కృష్ణకుమార్, జె.రామాంజనేయులు,ఎం.చంద్రశేఖర్, ఆర్.భాస్కర్ సుంకర రమేష్, చింతా భాస్కర్, మాజీ పాలకవర్గ సభ్యులు శ్రీరాములు, ఆసిఫ్ ఉద్దీన్ బ్యాంకు ఖాతాదారులు, డిపాజిట్ దారులు, సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వాన జాడ కోసం

# ఆకాశం వైపు చూస్తున్న రైతన్న

▸▸ మొదటి పేజీ తరువాయి



చేసి మరి పొలాలు సాగు చేశారు పంటలు పెట్టిన మొదటి సమయంలో వర్షాలు ఆశాజనకంగా పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఎరువుల కోసం రైతు భరోసా కేంద్రాల వద్ద బారులు తీరి మరి ఎరువులు తీసుకొచ్చి పంటచేలాల్లో వేశారు పంటచెల్లల్లో ఎరువులు వేసినప్పటినుంచి చినుకు కూడా నేలరాలని పరిస్థితి పంటల కోసం పంటల కోసం రైతన్నలు వేల రూపాయలు అప్పులు చేసి మరి పంటలు సాగు చేశారు ఈ ప్రాంతంలో మొక్కజొన్న పంట మొదటి దశలోనే కత్తెర పురుగు ఎక్కువ కావడంతో రైతన్నకు సాధారణం కంటే అధికంగానే ఖర్చులు వచ్చాయి మూడు నెలలుగా ఆహాజనకంగా ఉన్న పంటలు వర్షాలు పడకపో వడంతో ఒక్కసారిగా ఎండు ముఖం పట్టాయి ప్రస్తుతం మొక్కజొన్న కంకెదశలో వేరుశనగ కాయ దశలో ఉంది ఇది పంటకు కీలకమైన దశం ఈ సమయంలో వర్షం పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది మండల వ్యాప్తంగా మొక్కజొన్న 6526 ఎకరాలు వేరుశనగ 2718 ఎకరాలు కంది 693 ఎకరాలు రాగి 94 ఎకరాలు సాగు చేశారు కీలకమైన సెప్టెంబర్ మాసంలో వర్షాలు కురువకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**పెట్టుబడి కూడా చేతికి అందదు :**

నేను నాలుగు ఎకరాల్లో పంట సాగు చేశాను రెండు ఎకరాలు మొక్కజొన్న రెండు ఎకరాలు వేరుశనగ సాగు చేశాను. ఇప్పటివరకు 1లక్ష రూపాయలు ఖర్చు చేశాను. ప్రస్తుతం పంట పశువులకు మేతకు మాత్రమే పనికి వస్తుంది పంటను కోసి భద్రపరచుకోవాలన్న మరలా కూలి రేటు వస్తుంది ఏమి మిగిలే పరిస్థితి లేదు పెట్టుబడి కూడా దొరకదు ప్రభుత్వమే ఆదుకోవాలని ఓ రైతు తెలిపారు.

**కీలక దశలో వర్షా భావం - -మండల వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ :**

సెప్టెంబర్ మాసంలో వర్షాలు కురవడం కీలకం మొక్కజొన్న పంట కంకిదశ వేరుశనగ కాయ దశ కాబట్టి రాబోయే నాలుగైదు రోజుల్లో వర్షం పడితే రైతులకు కొద్దిగా మేలు జరిగే అవకాశం ఉంటుంది. అంతవరకు కొద్దిగా పంటలు ఎండిపోకుండా ఉండటానికి ఒక లీటర్ నీటికి 20 గ్రాములు యూరియా కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా పంటలను కొద్దిపాటిగా కాపాడుకోవచ్చు

# హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచుతాం

▸▸ మొదటి పేజీ తరువాయి



కాలువలో ఇప్పుడు 1,800, 1,900 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తున్న పరిస్థితి ఉందని, గత ఐదేళ్లలో 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు వెళ్లాలని చేపట్టిన పనులను పూర్తి చేసి ఉంటే ఈరోజు పూర్తిస్థాయి సామర్థ్యంతో హంద్రీనీవా కాలువని ఉపయోగించు కునే పరిస్థితి ఉండేదన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో హంద్రీనీవాకు దాదాపు 4 వేల కోట్ల రూపాయలు 5 సంవత్సరాల్లో ఖర్చు పెడితే, 500 కోట్ల రూపాయలు కూడా గత ప్రభుత్వం హాయంలో ఖర్చుచేయలేని పరిస్థితి ఉందన్నారు. 60 టీఎంసీల నీటిని తీసుకోవాల్సిన హంద్రీనీవా కాలవ ఇప్పుడు 20, 25 టీఎంసీల నీటిని కూడా వాడుకోలేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 1,800, 1,900 క్యూసెక్కులు కాకుండా 3,850 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా మెయిన్ కెనాల్ విస్తరణ చేపట్టి పూర్తి సామర్థ్యంతో హంద్రీనీవాని ఉపయోగించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల ప్రకారమే ఇరిగేషన్ ఉన్నతాధికారులు, తాము హంద్రీనీవా, మాల్యాల నుంచి దాదాపు 700 కిలోమీటర్లు కాలవ పరిశీలన చేసుకుని ప్రాక్టికల్ గా ఒక రిపోర్ట్ సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రాజెక్ట్ సీఈ నాగరాజ, హెచ్ఎన్ఎ స్ఎస్ ఎస్ఈ దేశే నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవో రాణి సుస్మిత, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ రాజా స్వరూప్ కుమార్, డిఈలు శ్రీనివాసులు నాయక్, రామచంద్ర మూర్తి, రాఘవేంద్రరావు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో

# నకిలీ లీలలు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### దాడులు చేసి నోటీసులు అందించడమే అధికారుల పని




ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా వినూత్న వ్యవహారం కొనసాగు తోంది. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడు లు నిర్వహించి అక్కడితో వారి వ్యవహారం ముగుస్తుంది. తదనంతరం మొత్తం వ్యవహారాన్ని ఆ నకిలీ వ్యక్తి నడుపుతు న్నాడు.. వారికి సంబంధించి నోటీసులు అందించిన నేపథ్యంలో నోటీసు వెనక అతని ఫోన్ నెంబర్ పూర్తి వివరాలతో సంప్రదించాలని సూచనలు చేస్తున్నారు. ఎలాంటి వ్యవహా రం అయినా అతనితో సంప్రదిస్తే మొత్తం వ్యవహారాన్ని చక్కబెడతాడని చెప్పకనే చెబుతున్నారు. దీంతో నకిలీ వ్యక్తితో మొత్తం వ్యవహారాన్ని నడుపు తున్నారని జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి పూర్తి కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారి నిర్వహిస్తు న్నారంటూ విమర్శిస్తున్నారు. దాడులు నిర్వహించిన అనంతరం సంబంధిత హోటల్ ఇతర అంగళ్లకు నోటీసులు జారీ చేస్తారు నోటీసులు జారీ చేసిన కాగితం వెనుక ఇతని నంబరు పేరును రాసి అతనితో మాట్లాడుకోవాలని సూచిస్తు న్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాం శంగా మారింది. జిల్లా కేంద్రం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

### ఎవరీ నకిలీ వ్యక్తి??

జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయానికి సంబంధించి ప్రభుత్వ వాహనం లేకపో వడంతో ఫుడ్ సేఫ్టీ అధికారిని వ్యక్తిగత కారును జిల్లా కార్యాల యానికి ఏర్పాటు చేసుకున్నారు. కారుకు సంబంధించి ఇతను కారు డ్రైవర్. ఇతనికి సంబంధించి ఎలాంటి కార్యాలయ లావాదేవీలు కొనసాగిం చకూడదు అనేది నిబంధన కానీ నిబంధనలను తుంగలో తొక్కి మొత్తం వ్యవహారాన్ని అతనే నడిపిస్తాడంటూ అధికారులు అతనిని సంప్రదిం చాలని సూచిస్తున్నారు. ఏకంగా నకిలీ వ్యక్తిని రంగంలోకి దింపి మొత్తం వ్యవహారం చెక్కబెట్టడంపై దృష్టి పెడుతున్నారు. ఏదైనా లావాదేవీలు కొనసాగాలంటే ఇతను ముందు ఉండి మొత్తం నడిపిస్తున్నాడు. ఈ అంశానికి సంబంధించి ఉన్నతాధికారులు కూడా ఎలాంటి సూచనలు చేయడం లేదు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### బహిరంగంగా 'వ్యాపారం'

నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న బేకరీ వద్దకు వెళ్లి సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారిణి నీకు నాలుగు బేకరీలు ఉన్నాయి, రూ.4 లక్షలు ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. నీ బేకరీల వ్యవహారం అంతా నాకు తెలుసు అంటూ వివరించింది. ఏకంగా సంబంధిత బేకరీ యజమానిని బెదిరింపులకు పాల్పడింది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారి ముందు లబోదిబోమంటూ వ్యాపారి చివరకు తనకు పరిచయం ఉన్న ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేకు సమాచారం అందించడంతో సదరు ఎమ్మెల్యే ఫుడ్ సేఫ్టీ అధికారికి ఫోన్ చేయడంతో అక్కడి నుంచి మెల్లగా జారుకుంది. ప్రస్తుతం ఈ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## బీసీ బాలికల హాస్టల్ ను తనిఖీ చేసిన మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి, ఎమ్మెల్యే
- భోజనం, ఇతర మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని ఆరా
- అర్బన్ నియోజకవర్గంలోని అన్ని హాస్టల్స్ ని తనిఖీ చేస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని బీసీ బాలికల వస తి గృహాన్ని రాష్ట్ర బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖా మంత్రి వర్యులు సవితమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని అరవింద్ నగర్ లో ఉన్న బీసీ వసతి గృహానికి నేరుగా మంత్రి, ఎమ్మెల్యే వెళ్లారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. వసతి గృహంలో పరిస్థితిని పరిశీలించిన తర్వాత నిర్వాహకులకు, అక్కడి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఈ సందర్భంగా వారు సూచించారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి హాస్టల్ ను తనిఖీ చేస్తామని ఎక్కడ చిన్న లోపం ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. పేద పిల్లలు చదువుకునే హాస్టల్స్ లో వారికి భోజనం సక్రమంగా అందించాలని ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి వారికి అందాలని దగ్గుపాటి అన్నారు.

## హంద్రీనీవా నుంచి జిల్లాకు

# అదనపు నీటిని తీసుకొచ్చేందుకు కృషి

### జీడిపల్లి రిజర్వాయర్ ను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ ను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదివారంపరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీటిని అందించే ప్రధాన కాలువగా ఉన్న హంద్రీనీవా కాలువపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన చేపట్టడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాల పంప్ హౌస్ పరిశీలించినతర్వాత జీడిపల్లి జలాశయాన్ని పరిశీలిస్తారన్నారు. హంద్రీనీవాలో ఇంతకుముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆరు పంపులు పనిచేసేలా చేసామని, ఇప్పుడు 12 పంపులు పనిచేసి అదనంగా జిల్లాకు నీటిని తీసుకువచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి అవగాహన పెంచుకునే దిశగా జల వనరుల శాఖ మంత్రి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం జిల్లా కేంద్రంలో అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాకు ఏ రకంగా నీటిని అందించాలి, సత్వరంగా అన్ని ప్రాజెక్టులను ఏ రకంగా పూర్తి చేయాలి అనేదానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే మంత్రి పర్యటన చేయడం జరుగుతోం దన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇరిగేషన్ మంత్రిని ఉరవకొండ నియోజకవర్గం పర్యటనకు తీసుకురావడం జరిగిందని, 2014లో కూడా జల వనరుల శాఖ మంత్రి దేవనేని ఉమామహేశ్వరరావుని పర్యటనకు తీసుకురావడం జరిగిందని, ఒక పంపుతో నడిచే దగ్గర నుంచి 6 పంపులు నడిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికి హంద్రీనీవాలో ఆరు పంపులు మాత్రమే నడుస్తున్నాయని, ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందని, ఒక కిలోమీటర్ కాలువను కూడా తవ్విన పాపాన పోలేదన్నారు. తాము మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే జల వనరుల శాఖ మంత్రిని జీడిపల్లి జలాశయాన్ని పరిశీలించాలని ఆహ్వానించడం జరిగిందని, మంత్రి పర్యటన జిల్లాకు మంచి జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నాయుడు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## దులీప్ ట్రోఫీ విజేత

# ఇండియా-ఏ

- రన్నర్స్‌గా ఇండియా- సీ
- రిక్కీ భుయ్ అజేయ సెంచరీ..
- సాయి సుదర్శన్ సెంచరీ వృథా..
- దులీప్ ట్రోఫీ విజేత జట్టుకు కప్ అందజేసిన ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు..








విజేత ఇండియా - ఏ టీమ్ కు కప్ ను అందజేస్తున్న ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు

**ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్..** శాశ్వత్ రావత్ (ఏ గ్రౌండ్), రిక్కీ భుయ్ ( బి గ్రౌండ్
**సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ద సీరిస్..** రిక్కీ భుయ్
**ప్లేయర్ ఆఫ్ ద సీరిస్..** అన్షుల్ కాంబోజ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దులీఫ్ ట్రోఫీను ఇండియా- ఏ జట్టు కైవసం చేసుకుంది. టోర్నీలో 12 పాయింట్లతో ఇండియా- ఏ జట్టు అగ్రస్థానంలో నిలిచి టోర్నీ విజేతగా నిలిచింది. 9 పాయింట్లతో ఇండియా- సీ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఇండియా ఏ జట్టు 132 పరుగులతో ఇండియా సీ జట్టుపై, ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండి యా-బీ జట్టుపై విజయం సాధిం చాయి. ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ బ్యాట్స్ మెన్ అజేయ శతకం చేసిన రిక్కీభుయ్ (56, 119) అర్ధ సెంచరీ, సెంచరీ చేసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా ఏతో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారుడు సాయిసుదర్శన్ సెంచరీ సాధించాడు. ఇండియా-సీతో జరిగిన మ్యాచ్‌లో ఏ జట్టు క్రీడాకారుడు శాశ్వత్ రావత్ (124, 53) సెంచరీ, అర్ధసెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా సీ జట్టు క్రీడాకారులు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ ఆఫ్ ద సీరిస్‌గా(16 వికెట్లు, 41 పరుగులు) నిలిచాడు. టోర్నీ విజేత ఇండియా-ఏ జట్టుకు ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు విన్నర్స్ కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కప్‌ను అందజేశారు. స్ట్రైకర్ ఆఫ్ ది సిరీస్‌కు మంత్రి పయ్యావుల కేశవ్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కు సంబంధించి ఏ గ్రౌండ్‌లో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, బి గ్రౌండ్‌లో ఏసీఏ అతిథి ఆర్.వి.ఎస్.కె. రంగారావ్ క్రీడాకారులకు చెక్కులను అందజేశారు.







### రిక్కీ భుయ్ అజేయ శతకం..ఇండియా డీ భారీ విజయం:

ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు భారీ విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోర్ 244 /5తో ప్రారంభించిన ఇండియా-డీ జట్టు 305 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తెలుగుతేజం రిక్కీభుయ్ అజేయ శతకం సాధించాడు. టోర్నీలో రిక్కీ భుయ్ రెండోసెంచరీ ఇది. చిరవి మ్యాచ్‌లో తొలిఇన్నింగ్స్‌లోనూ రిక్కీభుయ్ అర్ధ సెంచరీ సాధించిన విషయం విధితమే. 124 బంతులు ఎదు ర్కొన్న రిక్కీ భుయ్ 15 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో ఇండియా-డీ జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకుని ఇండియా బీ జట్టు ముందు 373 పరుగలు లక్ష్యాన్ని ఉంచింది.

### అర్ష్‌దీప్, థాకరే ధాటికి బీ జట్టు 115 పరుగులకు ఆలౌట్:

373 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా బీ జట్టు..ఇండియా డీ జట్టు బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే ధాటికి విలవిల్లాడింది. వీరిద్దరూ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో బీ జట్టుప విరుచుకుపడ్డారు. అర్ష్‌దీప్ సింగ్ 11.2 ఓవర్లలో 40 పరుగులిచ్చి 6 వికెట్లు, ఆదిత్య థాకరే 11 ఓవర్లలో 59 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. దీంతో ఇండియా బీ జట్టు 22.2 ఓవర్లలో కేవలం 115 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో బీ జట్టుపై గెలుపొందింది.

### సాయిసుదర్శన్ సెంచరీ వృథా.. ఇండియా ఏ జట్టు విజయం:

ఇండియా ఏతో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకా రులు సాయి సుదర్శన్ సెంచరీ వృథా అయ్యింది. ఓవర్‌నైట్ స్కోర్ 270/6తో ప్రారంభించిన ఇండియా ఏ జట్టు మరో 16 పరుగులు జోడించి డిక్లేర్డ్ చేసింది. దీంతో ఇండియా సీ జట్టు ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. భారీ పరుగుల చేధనలో ఏ బౌలర్ల ధాటికి సీ జట్టు క్రీడాకారులు నిలువలేకపోయారు. 81.5 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయ్యింది ఇండియా సీ జట్టు. ఆ జట్టులో సాయిసుదర్శన్ ఒంటిరి పోరాటం చేశాడు. 206 బంతుల్లో 12 బౌండరీల సహాయంతో సాయిసుదర్శన్ 111 పరుగులు చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 44(5 ఫోర్లు) వైశాక్ 17, ఇషాన్ కిషన్17 మినహా మిగితా వారు రెండంకెల స్కోర్ కూడా దాటలేకపోయారు. ఇండియా ఏ జట్టు బౌలర్లలో ప్రసిద్ధ్‌కృష్ణ 3, తనుష్ కొటియన్ 3, అకీబ్‌ఖాన్2, సామ్స్ ములానీ వికెట్ తీసుకున్నారు. దీంతో ఇండియా ఏ జట్టు 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముగింపు కార్యక్రమంలో ఏసీఏ కౌన్సిలర్ డి.గౌర్ విష్ణు, గేమ్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.కుమార్, కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్య సేవలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం

**– అమ్మ టీం ఆధ్వర్యంలో ఎస్.వి.ఎస్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొచ్చి.. వైద్య సేవలందిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ వైద్య సేవలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల సేవలు కూడా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం నగరంలో అమ్మటీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దగ్గుపాటి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీవుల్లాతో పాటు పలువురి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఎస్.వి.ఎస్ ఆసుపత్రి సహకారంతో అమ్మ టీం అధ్యక్షుడు షేక్షావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో అనేక రకాల పరీక్షలతో పాటు ఉచితంగా వైద్యం, మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య సేవలను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ టీంని అభినందించారు. ఖరీదైన వైద్య సేవల్ని పరీక్షల్ని ఉచితంగా అందించడం వలన పేదలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఇంకా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు ఆసుపత్రులు ఇలాంటి వైద్య శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహమ్మద్, టీడీపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దిన్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్, మాజీ కార్పొరేటర్ పావురాల చంద్రశేకర్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, మైనార్టీ నాయకులు సాధిక్, డిష్ ప్రకాష్, అమ్మ టీమ్ సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వేల్లమద్ది గ్రామానికి చెందిన కార్యకర్త చిన్న గోవిందు అనారోగ్యం తో ఉన్న విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం కుటుం బాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించడం తోపా టు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వంకరకుంట లో కార్యకర్త గంగన్న భార్య ఆదిలక్ష్మి పాముకాటు తో ఇటీ వలి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యంగా ఉండాలని వారికి అండగా ఉంటామని తెలిపారు. అలాగే మరికొంత మంది కార్యకర్తల కుటుంబాలను పరా మర్శించి కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంకర కుంట డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కేశవరెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి మండల కన్వీనర్,మైలే శివశంకర్ , దొన్ని కోట కేశవరెడ్డి, రమణ, తెలియుత అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం మేజర్ న్యూస్: హాకీ ఇండియా ఆధ్వర్యంలో చండీగఢ్ లో జరిగే టోర్నమెంట్ కు సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన ఇరువురు హాకీ క్రీడాకారులు ఎంపికయ్యారు. 23వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు చండిఘడ్ లో జరుగు తున్న



14వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు బంధనాదం సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. ఈ ఆకి టోర్నమెంట్ కు ధర్మవరం కు చెందిన ఫజులుద్దీన్, శబరీష్ గౌడ్ లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బివి.శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్లెం వేణుగోపాల్, పళ్లెం వేణుగోపాల్ ఉపాధ్యక్షులు ఉడుముల రామచంద్ర గౌరీ ప్రసాద్ మహమ్మద్ అస్లాం ఊహ రాఘవేంద్ర కోశాధికారి అంజన్న జాయింట్ కార్యదర్శి చందు డైరెక్టర్లు మారుతన్ కిరణ్ , సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాకీ జట్టుకు టీమ్ మేనేజర్ గా హాకీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ ధర్మవరం కు చెందిన ఎస్ అరవింద్ గౌడ్ వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు.

# నగరీకరణ ఆధునిక అంశాలపై అనంత మేయర్‌కు ఆహ్వానం

**– ఢిల్లీలో జరిగే సదస్సులో పాల్గొనున్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం – 23న ఢిల్లీలో అర్బన్ అప్డేట్ కాన్క్లేవ్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరాల్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి రాబోవు రోజుల్లో చేపట్టబోతున్నటువంటి ఆధునికీకరణ అంశాలపై నిర్వహించే కాన్క్లేవ్ లో పాల్గొనేందుకు అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కు ఆహ్వానం అందింది. ఆల్ ఇండియా ఇన్సిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23న ఢిల్లీలోని ఇండియా హాబిటేట్ సెంటర్లో సమావేశం నిర్వహిస్తున్నారు. నగరాలు,పట్టణాల్లో గత పదేళ్లలో సాధించి నటువంటి అభివృద్ధి ఫలాలను 10 సంవత్సరాల గొప్పతనాన్ని ఇందులో వివరించడానికి అనంతపురం మేయర్ కు అవకాశం లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన పలు అంశాల్లో నిష్ణాతులు, నిపుణులైన పండితులతో జ్ఞానయుక్తమైన ప్రసంగాలను ఇందులో ఇవ్వనున్నారు. పట్టణ వ్యవహారాలు, పర్యావరణం, శీతోష్ణస్థితిలో మార్పు మరియు స్థిరమైన అభివృద్ధి తదితర విషయాలకు సంబంధించిన అనేక అంశాలను క్రోడీకరించి నిష్ణాతులు కీలకోపాన్యాసం చేయనున్నారు . నగర మేయర్లు, మునిసిపల్ కమిషనర్లు, విద్యావేత్తలు, పాత్రికేయులు మరియు విధాన నిర్ణేతలను గుర్తించారు. ప్రస్తుతము రాబోవు రోజుల్లో నగరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను నిపుణులు అంతా కలిసి అంచనా వేస్తారు. సదస్సు వల్ల రాబోవు రోజుల్లో స్థిరమైన నగర,పట్టణ ప్రాథమిక సౌకర్యాలు పెంపొందించడం , పరిస్థితులకు అనుగుణంగా పాలన, ఆయా ప్రాంతాల్లోని సంస్కృతి సాంప్రదాయాలను మరింత పటిష్టం చేయడమే ధ్యేయంగా సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు.

**అనంతపురం అభివృద్ధి రాబోవు కాలంలో చేపట్టే అంశాలపై అవగాహన : మేయర్ మహమ్మద్ వసీం**




అనంతపురం నగరంలో జరిగినటువంటి అభివృద్ధి అనంతపురం నగరానికి అవసరమైన సౌకర్యాలను రాబోవు రోజుల్లో చేపట్టే అంశాలపై స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్నటువంటి సదస్సుకు పాల్గొనడానికి అవకాశం రావడం ఇది అనంతపురం నగరం ప్రజలకు దక్కిన అవకాశంగా భావిస్తున్నానన్నారు. వివిధ ప్రాంతాలకు చెందినటువంటి మేయర్లు, ఎందరో నిపుణులకు ఇందులో మాట్లాడేందుకు అవకాశం రాగా మేయర్ ల నుంచి నాకు అవకాశం దక్కడం అనంతపురం నగరానికి గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. ఆయా ప్రాంతాల్లోని మెట్రో నగరాలు, ఇతర నగరాలు ఏ విధంగా అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయో తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## టిడిపి శ్రేణుల ఆనందోత్సవాల మధ్య
# ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్, రాష్ట్ర అధికారప్రతినిధి పరిటాలశ్రీరామ్ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణంలో వాడవాడలా పండుగలా టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ముందుగా పాండురంగస్వామి ఆలయంలో పరిటాల శ్రీరామ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అక్కడి నుంచి ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ కు చేరుకుని అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకుపండ్లు, బ్రెడ్లు పంపిణీచేశారు. మద్యాహ్నం లక్ష్మీచెన్నకేశవపురం, కదిరిగేటు, ప్రభుత్వాస్పత్రి, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతం కాటమయ్య, పరిశే సుధాకర్, సంధా రాఘవ, చింతలపల్లి మహేష్ చౌదరి, పురుషోత్తంగౌడ్, , భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, జింకా పురుషోత్తం, కొత్తపేట ఆది, గోసల శ్రీరాములు,రాళ్లపల్లిషరీఫ్, , మాధవరెడ్డి, శీలామూర్తి, మాధనసుబ్బయ్య, అత్తర్ రహీం, అంబటి సనత్, చట్టా లక్ష్మీనారాయణ, చింత పులుసు పెద్దన్న, జిలకర శీన, కేతినేని రాజు,జింకలరాజన్న, పూజ మొబైల్ సాయి, బొట్టు కిష్ట, శివ



శంకర్, కృష్ణమూర్తి, రాంపురం శీన, గంగారపు రవి,హెూటల్ మారుతి స్వామి,కరెంటు ఆది,ఆజాద్, షామీర్, డాక్టర్ దళవాయి కుళ్లాయప్ప, , బీరే శ్రీనివాసులు, గుడిపాటికిశోర్, చీమలరామాంజి, చీమల నాగరాజు, టైలర్ గోపాల్, అంకే నరేశ్, ఆటోభాష, పాలెం తిరుపాల్, చెన్నూరు లోకేశ్,,కాయల రామాంజినేయులు, షాహీర్, కాకర్ల బాష, సలీంబాష, తిమ్మాపురం- మాబుసాబ్, చిలకల ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత అధికారిపై దాడికి పాల్పడిన
# జనసేన ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**– ఏపీ ఎస్సీ,ఎస్టీ,ఈ.డబ్ల్యూ.ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కటిక జయరాం**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలో దళిత వైద్యధికారి ఉమామహేశ్వరరావుపై దాడి చేసిన జనసేన ఎమ్మెల్యే, అతని అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఏపీ.యస్.సి.యస్.టీ ఈ.డబ్లూ.ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి రాజా రమేష్‌లు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో దళిత వైద్యుడు ఉమామహేశ్వరరావుపై ఎమ్మెల్యే పంతం నానాజీ చేసిన దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులపై దాడి చేసిన ప్రభుత్వాలు నిలబడవని, దళిత ఉద్యోగుల పట్ల అత్యంత దారుణంగా యం.యల్.ఏ దూషించడం విచారకరమన్నారు. దళితులపై దాడులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇలాంటి దాడులు పునరావృతమైతే దళిత ఉద్యోగులంతా కలసి పోరాటానికి సిద్ధమవు తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రకాశ్ బాబు, లక్ష్మీనారాయణ, సునీల్ కుమార్, హృషికేస్, నాగరాజు ,శాంతిముని, నరసింహులు, శాంతి స్వరూప్, అంజి నేయులు, మనోహర్ గంగాధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు రూ.లక్ష విలువ చేసే సామగ్రిని అందజేసిన ఎమ్మెల్యే

**-గురుకులంలో పరిటాల శ్రీరామ్ జన్మదిన సంబరాలు..**



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలో నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థుల మధ్య ధర్మవరం ఇంచార్జ్ ప్రియతమ నేత పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఘనంగా జరుపుకున్నారు. భారీ కేకును తీసుకొచ్చి విద్యార్థులతో కేకును కట్ చేయించి పరిటాల శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పరిటాల శ్రీరామ్ జన్మదిన సందర్భంగా దాతల సహకారంతో గురుకుల పాఠశాలకు లక్ష రూపాయలు విలువ చేసే వంట స్టవ్ ను, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రిన్సిపాల్ కు అందజేశారు. మరి కొంతమంది దాతలు టీవీను విద్యార్థుల కోసం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే సునీతమ్మ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. థాంక్యూ శ్రీరామ్ అన్న అనే నినాదాలతో పాఠశాల మొత్తం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం ,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ జమాలుద్దీన్ ఖాన్, టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, గంగంపల్లి గంగాధర , కట్టుబడి రామాంజనేయులు, సి సుధాకర్, దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు, గుర్రం శ్రీనివాసులు ,నాగేష్ నాయుడు మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, వ్యవసాయ సంఘం అధ్యక్షుడు పూజారి అక్కులప్ప , పాఠశాల ఉపాధ్యాయులు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

**-మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సవితమ్మ**
**-బలరాం గుప్తాకు అభినందనలు**




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైద్య రంగంలో మెరుగైన సేవలు అందిస్తామని రాష్ట్ర జౌళి శాఖ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. పట్టణంలోని వాసవి మహల్లో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బలరాం గుప్త ఆధ్వర్యంలో ఆయన తల్లిదండ్రులు వెంకటలక్ష్మమ్మ, ఈశ్వరయ్య జ్ఞాపకార్థం యాస్టర్ ఆర్వి హస్పిటల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సహాయం అందించడం అభినందనీయమని ప్రస్తుత మెరుగైన వైద్యం కోసం వ్యవయప్రయాసాలకు వచ్చి ప్రజలు బెంగళూరు ఇతర ప్రాంతాలకు వెళుతుండగా అక్కడే ఉన్న ప్రఖ్యాతి ఆసుపత్రి వైద్యులను ఇక్కడకు రప్పించి వారి చేత వైద్యం చేయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న బలరాం గుప్తను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు వైద్య రంగంలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని గోరంట్ల పట్టణ ప్రభుత్వాసుపత్రి సమస్యలు పరిష్కరించవల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, త్వరలో మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాల వ్యవధి తక్కువగా ఉన్నంద వలన తనను ఆహ్వానించిన వారి ఇంటికి వెళ్లలేకపోయాయని, త్వరలో వారిని కలుస్తానని, ఈ సందర్భంగా ఆమె తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైద్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం.. స్నేహితులను ఆదుకుందాం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని రొద్దం మండలం చెరుకూరు గ్రామ సమీపంలోని మామిడి తోటలో చిన్ననాటి స్నేహితులు కలిసి ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించి కొని మిత్రులు కు జరుగుతున్న సమస్యలపై ఒకరినొకరు చర్చించుకుని సమస్యలతో ఉన్న మిత్రులకు అందరూ ఏకమత్యంతో సహాయ సహకారాలు అందించి మిత్ర బృందాన్ని కాపాడుకుందాం అంటూ చేయి చేయి కలుపుదాం మిత్రుల సమస్యలకు సహకరించుకుందాం అనే నినాదంతో చర్చించుకోవడం జరిగింది. అనంతరం ఆటపాటలతో అలరించి మిత్రుడు గోకుల్ విందు భోజనం ఏర్పాటు చేసినారు. మిత్రులందరినీ కలుసుకోవడం సంతోషకరమైన విషమని స్నేహమంటే ఇదేరా దోస్త్ మేరా దోస్త్ అని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకుల్ మహేష్ యాదవ్, రమేష్ ,రమణ, రామాంజనేయులు, రవి, విష్ణు, ఎన్ క్రిష్టప్ప, నారాయణ, నాగరాజ్ వెంకటరమణ శ్రీధర్ రేవన, బాలాజీ, తిరుపతయ్య తదితరులు మిత్ర బృందం హాజరవడం జరిగింది.

## ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను బత్తలపల్లి మండలం తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. తెదేపా కార్యాలయం నుండి ర్యాలీగా కదిలి వెళ్లి ఆర్కే ఫంక్షన్ హాల్ నందు 35 కేజీలభారీ కేక్ ను ఏర్పాటు చేసి కట్ చేశారు పరిటాల శ్రీరామ్కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జన్మదిన ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నందు రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు స్థానిక ఆర్టిటి ఆసుపత్రి వారిచే రక్తదాన శిబిరాలు నిర్వహించారు. 200 మంది రక్తదానం చేశారు. అనంతరం వచ్చినవారికి భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, తాళ్లూరి సతీష్, నెట్టెం అశోక్, బోయపాటి అప్పస్వామి, మాల్యవంతం బాబు, ధర్మవరం చిన్నా యాదవ్, క్లస్టర్ ఇన్చార్జిలు కాకర్ల సురేంద్ర , నెట్టెంరమణ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సిసిరోడ్డును ప్రారంభించడం జరిగింది. పట్టణంలోని శివాలయ వీధజలో నివాసం ఉన్న ముద్దల వెంకటరాముడు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే సొంత నిధులతో సిసి రోడ్డును ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. దానిలో భాగంగానే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే రూ.2లక్షల వ్యయంతో శివాలయం కాలనీలో సిసి రోడ్డును ఏర్పాటు చేయగా దానిని మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను మంత్రి సన్మానించడం జరిగింది. అనంతరం పట్టణంలో ఇది మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, వంద రోజుల్లోనే ప్రజలకు ప్రభుత్వం అత్యంత చేరువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బలరాం గుప్తా, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, బాలకృష్ణచౌదరి, ఉత్తమరెడ్డి, నిడుమామిడి, బెల్లాల చెరువు చంద్ర, పాలసముద్రం మనోహర్, ఉమర్ ఖాన్, అజమతుల్లా, అశోక్, వృషభ దేవుడు, లక్ష్మిపతి, నరేశ్, బొబ్బిలి రామ్మోహన్తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 7 ఐరన్ ర్యాక్‌లు వితరణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక గుట్టకిందపల్లి వద్దగల కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బోధన, బోధనేతర సిబ్బంది 7 ఐరన్ ర్యాక్ లు ఆదివారం అందజేశారు.డిగ్రీ కళాశాలలో 2021-23 సంవత్సరాల మధ్య కాలంలో పనిచేసిన బోధన, బోధనేతసిబ్బంది రూ.28వేలు విలువ చేసే ఏడు పెద్ద ఐరన్ ర్యాక్ లు అం దజేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్రెడ్డి తెలిపారు. విద్యార్థులలో పుస్తక పఠనాభిలాషను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో పాటు పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చేం దుకు వీలుగా విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచేం దుకు ఈ ర్యాక్ లు ఉపయోగపడతాయన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు రూ.15 వేలు విరాళం

**-టీడీపీ నాయకుడు టైలర్ గోపాల్ వితరణ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో త్వరలోజరిగే దేవి నవరాత్రి ఉత్సవాలకు 26వ వార్డు టీడీపీ నాయకుడు టైలర్ గోపాల్ విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఆదివారం నిర్వాహకులకు రూ.15వేలు విరాళాన్ని అం దజేశారు. లక్ష్మీచెన్న కేశవపురంలో ప్రతిఏడాది పార్కులో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటుచేసి 11 రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయి తీ అని ఈ ఉత్సవాలకు తనవంతు సాయంగా విరాళాన్ని అందజేశానని టీడీపీ నాయకుడు పేర్కొన్నారు.

## సైకిల్‌తోనే ఆరోగ్యం

**- ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సైకిల్ తోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ధర్మవరం సైకింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం అధిక సంఖ్యలో సైకిల్ తో విద్యార్థులు, యువకులు, వచ్చేంత సేవా సంస్థ నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని సైకిల్ ని తొక్కి తమ నినాదాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్ఐ. వెంకటరాముడు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు, డీసీవీసీ సభ్యులు మాట్లాడుతూ ఇంతకుముందు కూడా వాక్ ఏ థాన్ అని లాంగ్ వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, అప్పుడు కూడా ఆ కార్యక్రమం విజయవంతం అయిందని తెలిపారు. ముందుంది మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆధునిక యుగములో కనుమరుగవుతున్న సైకిల్, మనిషి ఆరోగ్యంలో ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు పేరుపేరునా నిర్వాహకులు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు, డీసీబీసీ గౌరవాధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, సభ్యులు సుజిత్ కిషోర్, ఓం ప్రసాద్, జబీబుల్లా, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చిరంజీవికి చోటు లభించడం గర్వించదగ్గ విషయం



కదిరి, మేజర్ న్యూస్: అద్భుతమైన, ఆసామాన్యమైన 150వ సినిమాలకు పైగా డాన్స్ చేస్తూ అభిమా నులను అలరించిన పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి చోటు దక్కడం హర్షించదగ్గ విషయమని అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గ అధ్యక్షులు కుటాల లక్ష్మణ్ తెలిపారు. తెలుగు సినీ కళామ తల్లికి సేవలు అందించడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అభిమానుల గుండెల్లో చిరస్థాయిగాను, కోట్లాదిమంది అభిమానులకు ఆరాధ్యదైవంగా ఉన్న మెగాస్టార్ చిరంజీవి అరుదైన అవకాశం దగ్గర దేశానికి, తెలుగు చిత్ర పరిశ్రమకు ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు.

# తుది వరకు సిద్ధాంతాలు పాటించిన పోరాటయోధుడు ఏచూరి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి సిద్ధాంతాలను తను తుది శ్వాస విడే వరకు పాటించారని సిఐటి పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ పేర్కొన్నారు. పట్టణంలో ఏచూరి ప్రత్యేక సంచికను విడుదల చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలను నమ్మి అంచలంచెలుగా కేంద్ర కమ్యూనిస్టు ప్రధాన కార్యదర్శిగా ఏదిగారన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటన్నారు. ప్రతి సంచిక ప్రజాశక్తి పత్రిక విడుదల చేస్తూ అందులో సీతారాం ఏచూరి జీవితాన్ని పార్టీ అభివృద్ధికి ఆయన అందించారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగార్జున, నరసింహులు, భవన నిర్మాణ కార్మిక నాయకులు రమేష్, సుధాకర్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జయచంద్ర, మురళి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ



అమడగూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఎస్సై వెంకట నారాయణ ఆది వారం వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటనారాయణ మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు తప్ప నిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ లు ధరించాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులు ఇంటి నుంచి బయటకు రాగానే కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు.ఆటోలు, పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో తరలించరాదని అతివేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలలో నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పలు వాహనాలకు రికార్డులు చెక్ చేసారు.రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధిం చారు..ఈ కార్యక్రమం లో ఎస్సై వెంకట నారాయణ తో తో పాటు, సిబ్బంది జబివుల్లా, భాస్కర, విజయ్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రశ్న "లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా వైద్య అధికారి

అనంతపురం,మేజర్ న్యూస్ :సమాజంలో రోజురోజుకి ఆడపిల్లల పుట్టుక శాతం తగ్గిపోతుంది దానికి కారణం మగ పిల్లవాడి మీద ఉన్న వ్యామోహం. విషయాన్ని ప్రశ్నిస్తూ" ప్రశ్న "అనే లఘు చిత్రాన్ని తరిమెల రాజు దర్శకత్వంలో నిర్మించడం జరిగింది.ఈ పోస్టర్ ఆవిష్కరణ జిల్లా డీఎంఅండ్ హెచ్ ఓ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మాత శ్రీనివాసులు,కెమెరామెన్ పవన్ లింగాల, నటీనటులు డాక్టర్ రమణ నాయక్ ,సుధాకర్ రాజు, సాకే సుధాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# అప్పుల ఆంధ్రప్రదేశ్ ను చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు..

## - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..



నల్లమాడ మేజర్ న్యూస్: అప్పుల ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గా బాధ్యతతో అభి వృద్ధి వైపు నడిపిస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం నల్లమాడ మండలంలో వేళ్ళమద్ది పంచాయ తీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వ హించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా మన్నారు.గత ప్రభు త్వంలో జగన్ మోహ న్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ముఖ్యమం త్రి రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని తెలి పారు. తెదేపా ప్రభు త్వం వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డిఒక ఉద్యోగం ఒక పరిశ్రమ ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు తీసుకొచ్చి ఐదు రూపాయలకే పేదలకు కడుపునిండా భోజనం అందిస్తున్నామన్నారు. అతి త్వరలో నియోజకవ ర్గంలోని కొత్తచెరువు, ఓడిచెరువు, నల్లమాడ, అమడ గూరు, బుక్కపట్నం మండలాల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభి స్తామని తెలిపారు. మండలానికి ప్రస్తుతం 3 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు చేశామని చెప్పారు.రానున్నదీపావళి పండుగకి మహిళకు ఉచిత గ్యాస్ పథకం ప్రారంభి స్తామనిమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. అదే విధంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని అన్నారు.నియోజకవర్గంలోనినిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అమరరాజా బ్యాటరీ యాజమాన్యంతో చర్చించి ఇప్పటికే 102 మందికి ఉద్యోగాలు కల్పిం చినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు జగన్ ఒక పైసా నిధులు మంజూరు చేయకుండా పక్కదారి పట్టించి గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. పంచాయ తీలు జగన్ పాలనలో పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం లో ముఖ్య మంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో రూ. 1452 కోట్లు మం జూరు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శం గా నిలపడమే తమ ధ్యేయం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్స్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి ఇంటింటికి తిరిగి అతికించారు. అనంతరం ముఖ్య మంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి మండల ప్రజలు అందించిన లక్షా 85 వేలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల కన్వీనర్ మైలే శివ శంకర్ అందజేశారు. విశ్రాంత ఆర్డీవో రామ్మూర్తి 50,000 విరాళం మాజీ మంత్రికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ మీనాక్షి ,సర్పంచ్ బొజ్జే నాయక్ ,తాహసిల్దార్ రంగనాయకులు ఎంపీడీవో కొండన్న, అధికారులు, టీడీపీ, జన సేన, బిజెపి నాయకులు కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాల పౌర్ణమి వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు మాల పౌర్ణమి వేడుకలు ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయమే మహిళలు ఉపవాసంతో చౌడే శ్వరి అమ్మవారికి బోనాలు సమర్పిం చారు. ఈ పండగను పురస్కరించుకుని ఇంటింటా ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఇంటిల్లపాది మాల పున్నమని జరుపుకుంటే ఆ ఏడాదంతా ఆరోగ్య వంతులుగా ఉంటా రని నమ్మకం ఈ కార్యక్రమంలో చలపతి, మునికృష్ణ, నాగరాజు, సుంద రయ్య, సరస్వతి, ఓబులమ్మ, మహి ళలు తదితరులు పాల్గొన్నారు.



# బుక్కపట్నం మండలంలో నేడు మంచి ప్రభుత్వం

## - కార్యక్రమానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : టీడీపీ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కమండలం పాముదుర్తి పంచాయతీ లో సోమవారం నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా ఉదయం 10 గంటలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జన సేన ,బిజెపి నాయకులు హాజరుకానున్నారు. దయచేసి ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరుకావాలన్నారు.

# తిరుమల లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గపు చర్యను యావత్తు దేశ ప్రజలు ఏవగించుకుంటున్నారన్నారు. ఆదివారం స్థానిక తపోవనం నుంచి ఆర్ఎఫ్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ హరి కిషోర్, కుమ్మర ఓబుళపతి, బళ్లారి సుధాకర్, బిజెపి చలపతి, జనసేన నాయకులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జక్కిరెడ్డి రామ్మోహన్, వల్లంశెట్టి రమణ, కుంకాల లాల్ స్వామి, భవ్య ముత్యాలు, కంకర సూరి, అరటికాయ రామంజి, గోవిందు, రంగస్వామి, భాస్కర్ బళ్లారి మనోజ్ ఆటో గోవింద్ ఆటో సురేష్ జగదీష్ రామకృష్ణ మంజు వడ్డే లక్ష్మన్న పాల్గొన్నారు.



# వచ్చే దీపావళికి మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు..

- అమ్మకు వందనం కూడా త్వరలోనే అమలు చేస్తాం.. - వంద రోజుల్లో వందకు పైగా హామీలు అమలు చేశాం..
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పరిటాల సునీత.. - జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి.. రాష్ట్రాన్ని నాశనం చేశాడని విమర్శ..



**రామగిరి మేజర్ న్యూస్:** వంద రోజుల్లో వందకు పైగా హామీలను నెరవేర్చిన ఈ ప్రభుత్వం.. మిగిలిన వాటిని కూడా త్వరలో అమలు చేస్తుందని.. మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా.. ఆదివారం రామగిరి మండలంలోని కుంటిమద్ది, గంగంపల్లి, మాధాపురం, కే.జి.కుంట, నసనకోట, దుబ్బార్లపల్లి, తిమ్మాపురం, గరిమేకలపల్లి గ్రామాల లో పర్యటించారు. వంద రోజులు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామాల్లో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అక్కడే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడని విమర్శలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ.. పింఛన్ల పెంపు, రైతులకు ఇవ్వాల్సిన 1600కోట్ల బకాయిలతో పాటు అనేక హామీలు అమలు చేశామన్నారు. అలాగే ప్రజల స్థలాలను కాజేసేందుకు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలను కల్పించామన్నారు. ఇలా అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ఈ వంద రోజుల్లోనే అమలు చేశామన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి ఈ వంద రోజుల్లోనే కేవలం సిసి రోడ్లకు 25కోట్లు తెచ్చామని.. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. మరోవైపు ఇప్పటి వరకు అనేక హామీలు అమలు చేశామని.. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. అమ్మకు వందనం కార్యక్రమాన్ని కూడా త్వరలోనే అమలు చేయ నున్నట్టు పరిటాల సునీత తెలిపారు... ఈసం దర్బంగా చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామస్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 36 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిదికి అందజేయమని రాప్తాడు శాసనస భ్యురాలు పరిటాల సునీతమ్మ గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

**ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కందికుంట**




**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలందరూ మెచ్చిన ఇది మంచి ప్రభుత్వమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోనీ బిసి కాలనీ లో అధికారుల ఏర్పా టు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విచ్చేసారు. ఎమ్మెల్యే కందికుంటకు అధికారులు, మండల నాయకులు పుష్పగుచ్ఛాలు, పూల మాలలు వేసి ఘనం గా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటా కలియ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాలు, సేవలు గురించి కరపత్రాలు ప్రజలకి అందిస్తూ వాటి గురించి వివరించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే ఇంటింటా సమస్యలను తెలుసు కున్నారు. రోడ్లు, వీధి లైట్లు, నీటి సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్య పరిష్కారించాలని అధికారులుకు ఆదేశించారు. ఇంటింటా ఎమ్మెల్యేకు తిలకం దిద్ది మహిళలు తమ అభిమానంను చాటారు. అనంతరం ఎమ్మెల్యే సభాస్థలి లో మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు ఆనందంతో ఉన్నారని, రాష్ట్ర ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత సీఎం వైఎస్ జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, స్వార్థ రాజకీయ ప్రయో జనాల కోసం ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని ప్రజలను పీడించుకు తిన్నారని, నవరత్నాలు పేరుతో పథకాలు అమలు అని మాయ మాటలు చెప్పి పావలా ఇచ్చి ప్రజలు చేత ముక్కు పిండి రూపాయి వసూలు చేసిన ఘన త వైకాపా దని, నిరంతరం ప్రజా దోపిడీ, దౌర్జన్యం చేస్తూ గుండారాజ్యం ను ఏర్పాటు చేశారని, ప్రజలు అన్ని గమనించి 11 సీట్లుకు పరిమితం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు పించన్లు పెంపు, నిరుద్యోగ యువతకు అండగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి అదేశాలు జారీ చేశారని, ప్రభుత్వ ఉద్యోగులు కు ప్రతి నెల1 వ తారీఖున జీతాలు అందిస్తున్నరని, గ్రామ పంచా యతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. అన్నా క్యాంటీన్ లు ప్రవేశపెట్టి ఎందరికో అండగా ఉన్నారని, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ని రద్దు చేసి ప్రజల ఆస్తులను కాపాడిన ప్రభుత్వం మనదన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వంశీ కృష్ణ, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శకుంతల, కన్వీనర్ రాజశేఖర్, సర్పంచులు హర్ష వర్ధన్ నాయుడు, నాగరాజు, పంచరత్నమ్మ, మాజీ కన్వీనర్ దాదేం శివారెడ్డి, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ జడ్పీటీసీ అబ్దుల్ ఖాదర్, నాగభూషణం నాయుడు, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్య క్షులు యద్దుల అంజినప్ప, తవలం వేణు, కిరణ్, మల్లి, బేకరి నాగరాజు, సతీష్, గుత్తా ప్రసాద్, కావిడి ప్రవీణ్, చలపతి, రాజు, శ్రీరాములు, లక్ష్మీ నారాయణ, పలువురు అధికారులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# తహశీల్దార్ కార్యాలయంలో పలువురు ఉద్యోగుల బదిలీలు



**శింగనమల, మేజర్న్యూస్ :** శింగనమల తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ అయ్యారు. డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ రావు (రెగ్యులర్) అనంతపురం అర్బన్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తాడిపత్రి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఎం ఆంజనేయ ప్రసాద్ వచ్చారు. శింగనమల ఎన్నికల డిప్యూటీ తహశిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బి రామకృష్ణ జిల్లా సివిల్ సప్లై కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానములో రాయదుర్గంలో విధులు నిర్వహిస్తున్న బి. హబీబా భానుబి వచ్చారు. శింగనమల ఆర్ ఐ గా విధులు నిర్వహిస్తున్న హనుమాన్ ప్రసాద్ బదిలీపై బెలుగుప్ప మండలానికి వెళ్లారు. శింగనమల మండల సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులు ఆత్మకూరు మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శింగనమల మండల సర్వేయర్ గా శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండల సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం స్టీఫెన్ వర కుమార్ ను నియమించారు. గార్లదిన్నె మండల కేంద్రంలో సచివాలయం-1 నందు వి ఆర్ ఓ గా విధులు నిర్వహిస్తున్న ఈ వెంకటమ్మ బదిలీపై శింగనమల మండలం ఉల్లికల్లు సచివాలయం వి ఆర్ ఓ గా నియమించారు.

# సత్యసాయి ఇన్స్టిట్యూట్‌లో కొత్త సాఫ్ట్‌వేర్






**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** సత్యసాయి బాబా దివ్య ఆశీస్సులతో ప్రశాంతిగ్రామ్‌లోని శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ మెడికల్ సైన్సెస్ యొక్క హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ 'ఆత్మ' అనే అధునాతన హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ అమలుతో ఒక వినూత్న ఒరవడి సృష్టించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
సాఫ్ట్‌వేర్ మానవ-కేంద్రీకృత విధానంతో హై-ఎండ్ టెక్నాలజీని ఒకచోట చేర్చి, తద్వారా ఆరోగ్య సంరక్షణ ప్రక్రియలను సరళంగా, మరింత సమర్థవంతంగా చేస్తుందని. ఈ సాఫ్ట్‌వేర్ యొక్క ప్రత్యేక అంశం. ఇది ఆరోగ్య సంరక్షణ నిపుణులచే రూపొందించబడిందని, సాఫ్ట్‌వేర్ యొక్క కొన్ని ఫీచర్లు ల్యాబ్‌లు , రేడియాలజీ వంటి అన్ని ఆసుపత్రి పరికరాలలో పూర్తిగా కేంద్రీకృత కమ్యూనికేషన్ సిస్టమ్‌ను కలిగి ఉంటాయని, ఇది సామర్థ్యాన్ని పెంచుతుందని. సాఫ్ట్‌వేర్ పూర్తిగా వెబ్ ఆధారితమైనదని, ఇది ఆరోగ్య సంరక్షణ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడి నుండైనా పేషెంట్ కేర్ సమాచారాన్ని యాక్సెస్ చేయడం పర్యవేక్షించడం సులభతరం చేస్తుందని. సాఫ్ట్‌వేర్ ఉపయోగించడానికి చాలా సులభం మరియు ఆరోగ్య సంరక్షణ డెలివరీ ప్రక్రియ యొక్క నిర్దిష్ట అవసరాలను చూసుకోవడానికి అత్యంత అనుకూలీకరించదగినదని, ఇది వైద్యులు, నర్సుల కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌లను కలిగి ఉందని, సిబ్బందికి పడక వద్ద ఉన్న రోగి యొక్క డేటాను సులభంగా యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుందని
రోహిత్ (అసోసియేట్ డైరెక్టర్, ప్రొడక్ట్స్, నారాయణ హెల్త్) నేతృత్వంలోని బృందం సిబ్బందికి 20 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిందని ఈ చొరవ ఆసుపత్రులలో విస్తృత సాంకేతిక ఏకీకరణలో భాగం, ఇది అధునాతన వ్యవస్థల ద్వారా ఆరోగ్య సంరక్షణలో ప్రయోజనం యొక్క ఐక్యతను సూచిస్తుందని,ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ మాట్లాడుతూ.. 1990వ దశకంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అంతంత మాత్రంగానే ఉన్న సమయంలో కూడా స్వామి వారి దృష్టిలో ఆరోగ్య సంరక్షణలో ఐటీ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌కు సాఫ్ట్‌వేర్‌ను ఎలాంటి ఖర్చు లేకుండా అందించిన డాక్టర్ దేవి శెట్టి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు, అడగాల్సిన అవసరం లేకుండానే ఇటువంటి పురోగతి ఎలా అతుకులుగా సాగిందో చెప్పారు, ప్రశాంతి నిలయంలో విస్తరించి ఉన్న దైవానుగ్రహానికి ప్రతిబింబం.
, శ్రీ మనోహర్ శెట్టి, ట్రస్టీ, డాక్టర్ దేవి శెట్టి యొక్క బంధువు, ఈ సహకారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారని, 1954లో జనరల్ హాస్పిటల్‌ను స్థాపించడం నుండి 1991లో ప్రపంచ స్థాయి సూపర్-స్పెషాలిటీ ఆసుపత్రిని సృష్టించడం వరకు ఉచిత సేవలను అందించడం వరకు స్వామివారి మెడికేర్ మిషన్ యొక్క ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ, ఆత్మా ప్రారంభం తన నిస్వార్థ సేవను కొనసాగిస్తుందని ఆయన అన్నారు.సింగిల్-ఫైల్ సర్వర్ నుండి వెబ్-ఆధారిత, ఇప్పుడు క్లౌడ్-ఆధారిత పరిష్కారాలకు పురోగమిస్తోంది, ఆత్మ ఒక ముఖ్యమైన సాంకేతిక అప్‌గ్రేడ్‌ను సూచిస్తుంది. "మీరు సాయి వైపు ఒక అడుగు వేస్తే, ఆయన మీ వైపు వంద అడుగులు వేస్తారు" అనే స్వామి సూత్రాన్ని పొందుపరిచి, ఈ కీలకమైన ముందడుగు వేసినందుకు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛభారత్ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు






**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలందు పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులచే సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్. జేవి రమణ, టీ.అయూబ్ ఖాన్, ఎల్ ఆదినా రాయణ మండల కో కన్వీనర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ కార్మికులు అనే అందమైన పేరు పెట్టి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా కార్మికులను వేధిస్తున్నారని 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రం స్వచ్ఛభారత్ కార్మికులు కానీ వారి జీవితాలలో సేవ తప్ప వారి కుటుం బాలకు ఎటువంటి సంతృప్తి లేదని మండిపడ్డా రు. కావున ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, వారి ఇబ్బందులను తొలగించా లని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డీవో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐ లక్ష్మీదేవి అధ్యక్షురాలుగా, కే నాగవేణి కార్య దర్శిగా, శ్రీ లక్ష్మి కోశాధి కారిగా, కమిటీ సభ్యులుగా తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాలల ఆయాల సంఘం నాయకురాలు జయమ్మ, భాగ్యమ్మ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వైద్య సేవలు మరింత విస్తరింప చేస్తాం

**- అవార్డు గ్రహీత డాక్టర్ సత్య నిర్ధారన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉండే వృద్ధులకు మరింత వైద్య చికిత్సలను విస్తరింప చేస్తామని అవార్డు గ్రహీత డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మెహర్ బాబా సెంటర్లో మెహర్ బాబా ప్రేమికులు, కమిటీ వారు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపూర్ నుంచి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరసింహ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ సత్య నిర్ధారణను మెహర్ బాబా వారు ఘనంగా అభినందిస్తూ సత్కరించారు. తదుపరి ముఖ్యఅతిథి నరసింహ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భవిష్యత్తులో మరింత పటిష్టంగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్ సత్య నిర్ధారన్ మాట్లాడుతూ వృద్ధుల కోసం ప్రత్యేకంగా ప్రతి వారం గత పది సంవత్సరాలుగా వృద్ధుల వైద్య శిబిరం నిర్వహించడం మెహర్ బాబా ప్రేమికుల గొప్పతనం అని వారు కొనియాడారు. తదుపరి సత్య నిర్ధారణ రూపొందించిన స్వచ్ఛంద సంస్థల ఆరోగ్య ప్రణాళికల కరపత్రం సుజాత ద్వారా ఆవిష్కరించారు. తదుపరి వృద్ధులందరికీ మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా కార్తీక్ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకటేశు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బోర్ వెల్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు బోర్వెల్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో తమ నాయకుడు పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక కేక్ ఏర్పాటు చేసి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు సంవత్సరంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మారుతి రెడ్డి మాట్లాడుతూ ధర్మవరంలో శాంతి భద్రతలు తీసుకురావడంలో పరిటాల శ్రీరామ్ కృషి ఎనలేనిది అన్నారు. పరిటాల శ్రీరామ్ లాంటి వ్యక్తి ధర్మారం ప్రజలకు ఎంతో అవసరం అన్నారు. ఆయన అడుగుజాడల్లో తామందరూ నడుస్తూ ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు

**-స్వయంగా పాల్గొన్న ప్రముఖ చేనేత వ్యాపారి సందా రాఘవ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పరిటాల శ్రీరామ్ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం ధర్మవరం పట్టణంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున వివిధ సేవా కార్యక్రమాలతో పాటు పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో ప్రముఖ చేనేత వ్యాపారి, ప్రముఖ టిడిపి నాయకులు సందా రాఘవ, ఆయన సోదరుడు సందా రవీంద్ర, వారి మిత్రులు కొత్తపేట ఆది, తదితరులు ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. అంతేకాకుండా ఎందరికో స్వయంగా వడ్డించి పేదల కడుపు నింపారు. ఈ సందర్భంగా సందా రాఘవ మాట్లాడుతూ తాము అమితంగా అభిమానించే నాయకులు, తమకు అత్యంత సన్నిహితులు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం తమకెంతో ఆనందాన్నిస్తోందన్నారు. పేద దళిత బడుగు బలహీన వర్గాలకు కొండంత అండగా నిలిచి ప్రతిక్షణం ప్రజా శ్రేయస్సు కోసం వారి సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి పరిటాల శ్రీరామ్ అన్నారు. అటువంటి వ్యక్తి జన్మదిన వేడుకల్లో పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు సన్మానం

**-దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మను దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు ఆదివారం మండలంలోని నసనకోటలో సన్మానించడం జరిగింది. రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవడానికి తోడ్పాటునందిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు త్యాగరాజు ఆరాధన జయప్రదం చేయండి..

**-నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామంజి**



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు జరగబోయే త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం ను జయప్రదం చేయండి అని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామంజి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హిందూపురంలో త్యాగరాజ నగర్ లో వెలసిన సీతారామాంజనేయ స్వామి గుడి నుండి త్యాగరాజ స్వామి పటమును ఊరేగింపుగా రిలయన్స్ పెట్రోల్ బంక్ నుండి బీఎస్టి పెట్రోల్ బంక్ నుండి అంబేద్కర్ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ నుండి రైల్వే రూట్ రహమత్పురం సర్కిల్ ఉన్న రైల్వే కమిటీ హాల్ వరకు బైకు ర్యాలీ మరియు డోలు నాదస్వరముల వాద్యముతో పటమును ఊరేగింపుగా జరపాలని నిశ్చయించడమైనది నాయి బ్రాహ్మణులు బైక్ ర్యాలీ దిగ్విజయం చేయాలని ఆయన తెలిపారు.

## పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పరిటాల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా సందారాఘవ టీం సభ్యుల ఆధ్వర్యంలో ధర్మవరం నిర్వహించారు. ప్రముఖ పట్టు చీరల వ్యాపారవేత్త సందా రాఘవ సూచనల మేరకు గాంధీనగర్ లో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఎండ వేడిమిని తట్టుకునే కొన్ని రకాల మందులను, ఇంజక్షన్లను భద్రపరచుకోవడానికి 20వేల రూపాయల విలువ గల ఫ్రిడ్జ్ ను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు సందా రాఘవ టీం సభ్యులు వితరణ చేశారు. అదేవిధంగా ధర్మవరం పట్టణ సమీపానగల గొట్లూరు వద్ద గల అనాధాశ్రమానికి పరిటాల శ్రీరామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సందారాఘవ సూచనల మేరకు సందా రాఘవ టీం సభ్యులు పదివేల రూపాయలు వృద్ధాశ్రమ అధినేత చంద్ర కు టీం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉద్యోగస్తులు అదే విధంగా వృద్ధాశ్రమంలో ఉన్నటు వంటిపేద వారు సందారాఘవ టీం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# క్రియాశీలకంగా పనిచేసిన వ్యక్తులనే శాలివాహన కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలి

**– టిడిపి కుమ్మర శాలివాహన సాధికార కమిటీ నాయకులు కె.ఓబులపతి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం త్వరలో నియమించే శాలివాహన (కుమ్మర)కార్పొరేషన్ చైర్మన్ పదవీ నిజమైె అర్హులైన, పార్టీలోనూ, సంఘలంలోనూ క్రియశీలకంగా పనిచేసిన వ్యక్తులనే నియమించాలని టిడిపి కుమ్మర శాలివాహన సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్ కే.ఓబులపతి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధి టిడిపి అధినేత, నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. గత ఎన్నికల ముందు బీసీ సాధికార కమిటీలు ఏర్పాటు చేయడంతో బీసీలందరూ ఐక్యతతో కృషి చేసి కూటమి ప్రభుత్వానికి విజయం అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కుమ్మరకుల ఆత్మీయులందరు కూడా తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి కూటమి ప్రభుత్వ విజయంలో తమ వంతు కృషి చేశారన్నారు. రాజకీయంగా వెనుకబడిన కుమ్మర శాలివాహనుల అభివృద్ధి కోసం టిడిపి తప్పనిసరిగా కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాలివాహన కుమ్మర కార్పొరేషన్ చైర్మన్ పదవీని స్వలాభం కోసం కాకుండా అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం చేసిన,మరోవైపు శాలివాహనుల కోసం పనిచేసే విద్యావంతులైన నాలాంటి వ్యక్తుల శ్రమను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గుర్తించి చైర్మన్ పదవీకి నియమిస్తే తప్పకుండా శాలివాహనుల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. కుమ్మరులకు నామినేటేడ్ పదవుల్లోనూ ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

## మడశికర బ్రాంచ్ కెనాల్‌కు మొదటి దశలోనే

# నీరు విడుదల చేసి చెరువులను నింపాలి

**– మంత్రి నిమ్మల రామానాయుడుకు జలసాధన సమితి నాయకుల వినతి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర కెనాల్ నుంచి మొదటి దశలోనే నీరు విడుదల చేసి 11 మండలాల్లోని 265 చెరువులను నీటితో నింపాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు జలసాధన సమితి అనంతపురము జిల్లా నాయకులు ఆదివారం స్థానిక అర్‌ఆండ్‌బి గెస్ట్‌హౌస్‌లో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రామ్‌కుమర్, చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతూ మడకశిర బ్రాంచ్ కెనాల్ నుండి 11 మండలాలకు 265 చెరువులు నింపటానికి 5 టిఎంసీల నీరు అవసరముందుని, ప్రస్తుతం నేడు రోజుకు 220 క్యూసెక్కులు మాత్రమే కాలువల కెపాసిటి ఉందని మంత్రికి వివరించారు. మడకశిర ప్రాంతంలోని చెరువులు అందించే కాలువ ఆఖరుకు 100 క్యూసెక్కులు మాత్రమే నీరు ప్రవహిస్తోందని, ఒకనెలంతా నీరు పారినా 3000 క్యూసెక్కులు నీరు పారుతుం దన్నారు. ఒక టిఎంసీల నీరు పారాలంటే 4నెలలు పడుతుందని, 5 టింఎసీలు నీరు పారాలంటే 20 నెలలు పడుతుందని, ప్రతి సంవత్సరం 265 చెరువులకు నీరు అందించాల్సి ఉండగా కేవలం 35 నుంచి 45 చెరువులకు నీరు అందుతుందని, మొత్తం చెరువుల న్నింటిని నీరు అందించాలంటే హంద్రీనీ కాలువ, మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేయాలని కోరారు. కాలువలో పేరుకుపోయిన పూడిక మన్ను, కంపచెట్లను తొలగించి మరమ్మత్తులు చేపట్టాలని, కోరారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు పిల్ల కాలువలు తవ్వి 3.45 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలని మంత్రిని కోరారు.

# నారాయణపురంలో ‘ఇది మంచి ప్రభుత్వం’

**– ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించిన జనసేన బళ్లారి అనిల్ కుమార్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన విధానాన్ని వివరిస్తూ జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామపంచాయతీలో మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఈ వంద రోజుల్లో అమలు చేసిన హామీలను, అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని పేర్కొన్నారు.



# జ్యూస్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని ఎమ్మెల్యేకు వినతి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో జ్యూస్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కి బిజేపి శింగనమల నియోజ కవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందించారు. నార్పల మండలం చామలూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కు వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా కుందూ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజక ˘వర్గంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారమంతో జ్యూస్ ప్యాక్టరీ తీసుకొస్తే రైతులకు చాలా బాగా ఉపయోగ పడుతుందని తెలియజేశారు. రైతులు పండించే బత్తాయి,దానిమ్మ,అరటి, జామ,రేగి, సపోటా వివిధ రకాల పండ్లను ఆ ప్యాక్టరీ కొనే విధంగా చేస్తే రైతులకు చాలా బాగా ఉపయోగకరమని తెలియజేశారు.ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్యాక్టరీ ఏర్పాటు చేసి పండ్ల తోటల రైతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఫ్యాక్టరీ ఏర్పడితే ఎంతో మం ది యువతకు ఉద్యోగ అవకాశాలు దొరు కుతా యన్నారు. కూలీ లకు ఉపాధి అవకా శాలు దొరుకు తాయని తెలిపారు. శింగనమల నియోజ కవర్గంలో జ్యూస్ ఫ్యాక్టరీ నెలకొల్పా లని ఎమ్మెల్యే బండా రు శ్రావణి శ్రీ కి బిజెపి నాయకులు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నార్పల మండల అధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్, మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు జంగం అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి అంకాలు,బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నిర్మాణ మహాసభలు జయప్రదం చేయండి..

**– హాజరుకానున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్**

**– గణేనాయక్ భవన్ లో పోస్టర్లు ఆవిష్కరణ**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అక్టోబర్ 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు అనంతపురంలో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నిర్మాణ మహాసభల పోస్టర్లను ఆదివారం స్థానిక గణే నాయక్ భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం వేదికగా జరగనున్న ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్తో పాటు ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు పి సాను హాజరవుతారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల నుంచి 450 మంది ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు హాజరవుతారని, అలాగే రాష్ట్రంలో ఉన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విద్యావేత్తలు హాజరవుతారన్నారు. విద్యా సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, జిల్లా అధ్యక్షులు సిద్ధూ, ఉపాధ్యక్షులు రమేష్, శివ, జిల్లా సహాయ కార్యదర్శులు సూర్యప్రకాష్ భూమేష్, ఎస్కేయూ వంశీ, అనంతపురం నగర నాయకులు సోము గణేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం కావాలి..

**– ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రం లో ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉన్నప్పుడే ప్రభుత్వ కార్యక్రమాలు సజావుగా జరుగుతాయని అన్నారు. కానీ కొందరు రాజకీయనాయకులు తమ ప్రాభల్యం చూపించుకోవడానికి ఉద్యోగులతో దురుసుగా ప్రవర్తించడం సరైనది కాదని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారాలోకేష్ ఉద్యోగులను గౌరవించాలని తమ ఎమ్మెల్యే, ఎంపీ, నాయకులకు చెప్తున్నా కూడా ఉద్యోగుల పై దాడులు జరగడం బాధాకరం అన్నారు. ఉద్యోగుల పై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

# మంత్రిని కలిసిన సిమెంట్ పోలన్న



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ వద్దనున్న పంప్ హౌస్‌ను పరిశీలించేందుకు విచ్చేసిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో బస చేశారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తిరుమల పవిత్రతను నాశనం చేసిన వైసిపి..

# లడ్డు తయారీలో జంతువుల అవశేషాలు దుర్మార్గపు చర్య..

**– జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తిరుమల పవిత్రతను వైసిపి దెబ్బతీసిందని.. భక్తజనులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదంలో జంతువుల అవశేషాలు ఉండడం దుర్మార్గపు చర్య అని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. సనాతన ధర్మాన్ని కించపరిచే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు భంగం వాటిల్లే విధంగా నీచ నికృష్టంగా ప్రవర్తించిన వారందరిపై విచారణ జరిపి తక్షణమే కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జయరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నడిమివంక, మరువవంక పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

- జల వనరుల శాఖ మంత్రి రామానాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఇవాళ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- మూడు ప్రాంతాల్లో కాల్వల పునర్నిర్మాణానికి 124 కోట్లు అవుతుందని అంచనా..
- సానుకూలంగా స్పందించిన మంత్రి రామానాయుడు

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న నడిమివంక, మరువవంకల పునర్నిర్మాణానికి.. నిధులు ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రి రామానాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఆర్.అండ్.బి అతిథి గృహానికి వచ్చిన మంత్రి రామానాయుడును ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. భారీ వర్షాల సమయంలో నడిమి వంక, మరవవంకల వలన కలుగుతున్న ఇబ్బందులను మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిస్తే నడిమివంక, మరువ వంక పరిధిలో ఉన్న కాలనీలో నీట మునుగుతున్నాయని... దీని వలన వందలాది కుటుంబాలు నష్టపోతున్నారని ఆయన మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అందుకే ఈ కాల్వల పునర్మానం చేపట్టాలని అధికారులు సూచించారని.. ఇప్పటికే ఎందుకు సంబంధించిన పరిపాలన అనుమతులు కూడా వచ్చాయని ఆయన వివరించారు. మొత్తం మూడు విభాగాలుగా ఈ కాల్వలపనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పునర్నిర్మాణానికి 124 కోట్లు అవుతుందని అంచనా వేశారని వివరించారు. ప్రభుత్వం స్పందించి ఈ నిధులు కేటాయిస్తే



కాల్వల పునర్నిర్మాణం, సైడ్ వాల్స్ నిర్మాణం పూర్తవుతుందని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించి వినతి పత్రం కూడా అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తికి మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఉన్నత స్థాయిలో దీనిపై చర్చించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# వైభవంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుకలు






పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలం సచివాలయం -1 వైయస్సార్ సర్కిల్లో భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి 99వ జయంతి కార్యక్రమాన్ని పరిగి శ్రీ సత్యసాయి సేవా సమితి భక్తిశ్రద్ధలతో 300మందికి అన్నదానం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల సేవా సమితి కన్వీనర్ నరసియప్ప మాట్లాడుతూ సత్య సాయిబాబా ఇరవయ్యో శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన ఓ మత గురువు వేదాంతి భగవంతుడి అవతారం అని పలువురు విశ్వసిస్తారు. ఈయన మహిమల పట్ల చాలామందికి అపారమైన విశ్వాసం ఉంది భక్తులు ఆర్తిగా పిలుచుకునే భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రేమ శాంతి దయ ధర్మం అహింస భావనలే మానవ జాతికి ముక్తి మార్గమని ఉద్బోధించి తాను స్వయంగా ఆచరించి మానవ జన్మ సార్ధకం చేస్తున్న అపర భగవానుడు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి అనే గ్రామంలో పెద్ద వెంకప్ప రాజు ఈశ్వరమ్మ అనే నిరుపేద దంపతులకి సత్యసాయి నవంబరు 23 1926వ సంవత్సరంలో జన్మించారు. సత్యనారాయణ వ్రతం చేసిన తరువాత పుట్టిన సంతానం గనుక, ఈతనికి తల్లిదండ్రులు సత్యనారాయణ రాజుగా పేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచుకున్నారు. పుట్టపర్తికి దగ్గర్లో ఉన్న బుక్కపట్నం గ్రామంలో సత్యనారాయణ రాజు ప్రాథమిక విద్య సాగింది. చిన్న వయసులోనే నాటకాలు సంగీతం కవిత్వం నటన వంటి కళలలో ఈయన మంచి ప్రావీణ్యత కనబరచాడు. తరువాత ఉరవకొండ ఉన్నత పాఠశాలలో చదివాడు. మార్చి 8, 1940న కొంత విచిత్రమైన ప్రవర్తన తేలు కుట్టినట్లుగా కనబరచారు ఈ సంఘటన తరువాత సత్యనారాయణ రాజు ప్రవర్తనలో మార్పులు కనబడసాగాయి. సమాధి స్థితిలో ఉన్నట్లుగా ఉండేవాడు. పురాతన శ్లోకాలు చెప్పేవాడు. భోజనం సరిగా చేసేవాడు కాడు. 1940లో తాను షిరిడీ సాయిబాబా 1838-1918కు చెందిన ఫకీరు అవతారమని ప్రకటించాడు. అదే పేరు తనకు పెట్టుకున్నాడు సత్యనారాయణ రాజు అక్టోబర్ 20,1940లలో అంటే తనకు 14 ఏళ్ల వయసున్నప్పుడు పుస్తకాలు వదిలేసి నా భక్తులు నన్ను పిలుస్తున్నారు నా పని నాకున్నది అని చెప్పాడు. తరువాత ఎక్కువ సమయం దగ్గరలోని ఒక తోటలో చెట్టు క్రింద మూడేండ్లకు పైబడే అతను గడిపాడు. అప్పుడే అతనిచుట్టూ ప్రజలు గుమికూడడం మొదలయ్యింది. వారితో అతను భజనలు చేయించేవాడు. ఆ సమయంలోనే తాను ఈ కాలానికి చెందిన అవతారం అని ప్రకటించాడు. అప్పటినుండి అతను అదే విషయం చెబుతూ వచ్చాడు ఇక అప్పటి నుంచి సత్యసాయిబాబాగా మారిన సత్యనారాయణ రాజుకు1944లో అతడి అనుచరులు భక్తులు ఒక గుడిని కట్టారు. ప్రస్తుతం దానిని పాత మందిరం అంటారు. ఇప్పటి ఆశ్రమమైన ప్రశాంతి నిలయం నిర్మాణం మాత్రం 1948లో మొదలయ్యింది 1958 లో సత్య సాయిబాబా అనుచరులు సనాతన సారధి అనే అధికారిక పత్రికను ప్రచురిచడం ప్రారంభించారు. 1960 నుండి పాశ్చాత్య దేశాలనుండి ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఉన్నవారు సత్యసాయిని సందర్శించడం అధికం అయ్యింది. ఒక్క 1968లో మాత్రమే ఈశాన్య ఆఫ్రికా ప్రాంతానికి సాయిబాబా భారత దేశం దాటి బయటకు వెళ్ళాడు. కాని అతని అనుచరులు, భక్తులు, సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి 1960 లో ఒక ప్రవచనంలో తాను ఈ మానవ రూపంలో ఇంకా 59 సంవత్సరాలు ఉంటానని చెప్పాడు. 1984లో ప్రచురింపబడిన ఒక పుస్తకంలో నా పాత శరీరంలో నేను ముసలివాడను, బలహీనుడను అయ్యాను గాని ఈ క్రొత్త శరీరంలో అలా కాను.అని సత్యసాయి చెప్పినట్లు వ్రాయబడింది. సత్యసాయి సంస్థ వారి సమాచారం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాలలో 1200 వరకు సత్యసాయి కేంద్రాలున్నాయి. సత్యసాయి బాబాను అనుసరించే వారి సంఖ్య 60 లక్షలు అని ఒక అంచనా కాగా కొందరు భక్తులు ఈ సంఖ్యను 5 నుండి 10 కోట్ల మధ్య అని చెబుతారు. ఇతను సాక్షాత్తు భగవంతుని అవతారమనీ షిరిడీ సాయిబాబాయే మరల సత్య సాయిబాబాగా అవతరించాడనీ విశ్వాసం కలవారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు ముత్యాలప్ప గాయత్రి, రంగారెడ్డి, శివశంకరప్ప, రాధమ్మ, రత్నమ్మ, సాయి, సమితి సభ్యులందరూ భక్తాదులు కూడా పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఆదివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గంలో నీటి సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు.



# వరద బాధితులకు సహాయం



చెన్నేకొత్తపల్లి :మండలం లోని బసంపల్లి గ్రామస్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 36 వేల రూపాయలు ముఖ్యమం త్రి సహాయనిధి కి అందజేయమని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బసంపల్లి గ్రామస్తులు, తెదేపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొరవనహళ్లిలో వంద రోజుల్లోనే మేలు చేకూర్చిన మంచి ప్రభుత్వం కార్యక్రమం



పరిగి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం పరిగి మండంలోని గొరవనహళ్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పరిగి మండల ప్రధాన కార్యదర్శి కాపుసెట్ల సంజీవరాయప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి నేతలు జనసేన నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మండల కార్యదర్శి కాపు సెట్ల సంజీవరాయప్ప మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న, 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల, అవ్వాతాతలకు పింఛన్ రూ.4000లు, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారు. లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ. ఉచిత ఇసుక విధానం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారాని అదేవిధంగా మూడు నెలలోనే పోలవరం అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతి కి నిధులు మంజూరు చేసి పంచాయితీ లను అదుకొన్నారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అశ్వాతప్ప, మారెప్ప, నాగభూషణప్ప, జనసేన నాయకులు బాలు మూర్తి, మల్లికార్జున, నరసింహాప్ప, తిప్పేస్వామి, డి ఆంజనేయులు, హనుమంతరాయప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎంపీ ఆర్ డ్యాం లో ఉదయం 10.30 గంటలకు సాగునీటి విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరుకానున్నారు.. అలాగే పెనకచర్ల గ్రామం నందు ఉదయం 11.30 గంటలకు ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల సాధించిన విజయాలపై "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరుకానున్నారు.



# మనసున్న మంచి ప్రభుత్వం మాది

**– దీపావళికి ఉచిత సిలిండర్ల పథకం హామీ అమలు – రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ, నష్టపరిహారం అందిస్తాం**

**– రానున్న రోజుల్లో మరింతగా ప్రజల సంక్షేమానికి కృషి –ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పని 100 రోజుల పాలన అయిందని, ఈ వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మనసున్న ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కదిరి రూరల్ మండలంలోని మొటుకుపల్లి గ్రామంలో ఎంపీడీవో అంజినప్ప అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రచారం చేశారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ రాష్ట్రంలో ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో పనిచేశారని, అని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున మద్దతునిగా నిలిచి 164 నియోజ కవర్గాల్లో 57% ఓట్లతో ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడం జరిగింది అన్నారు. ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ని ప్రకటించారని, అలాగే సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు పెంచడంతోపాటు మూడు నెలల పాటు వేయి రూపాయల అదనంగా ఇచ్చి మొదటి నెలలోనే 7,000 పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు వేయి రూపాయలు పెంచారని, ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచార న్నారు. అలాగే పేదలకు ఐదు రూపాయలకే భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో తిరిగి 175 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ప్రారం భించడం జరిగిందని తెలిపారు. రైతాంగానికి మళ్లీ ఇన్పుట్ సబ్సిడీ అందిస్తామని, ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఉలవలు సబ్సిడీతో అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వివరించారు. అలాగే రైతులకు డ్రిప్పు పరికరాలు మళ్లీ అందిస్తామని తెలిపారు. జగన్మో హన్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ ను రద్దుచేసి, రైతులకు మంచి చేసింది ఈ ప్రభుత్వమేనని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి దశల వారిగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని మద్యం ధరలు పెంచి, నాసిరికం మద్యంతో ప్రజల జీవితాలతో చెలగాట మారాలని విమర్శించారు. వచ్చే నెలలో మా ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని తీసుకొస్తోందని, నాణ్యమైన మ ద్యమను విక్రయిం చడం జరుగుతుం దన్నారు. అలాగే వచ్చే దీపావళి పండుగకి ఇచ్చిన హామీ మేరకు ఉచిత సిలిండర్ల పథకాన్ని ఆములు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జాతీయ రహదారి నుండి మొటికుపల్లి గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో టిడిపి, బిజెపి, నాయకులు మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు

**– కొర్లకుంట గ్రామంలో వైరు ముట్టుకుంటే నరకానికే – అటువైపు వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు**

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** కొర్లకుంట ఎస్సీ కాలనీలో చేతికి అందే ఎత్తులో సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన సెక్షన్ ఉండడంతో ముట్టుకుంటే నరకానికి పోయే దారని ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే దేమకేతే పల్లి పంచాయతీ వై గొల్ల పల్లి గ్రామంలో కౌలు రైతు పంటలు పెట్టి జీవనం సాగిస్తూ ఉండేవాడు అయితే దురదృష్టవశాత్తు పొలానికి నీరు పెట్టాలని వెళ్లాడు మోటర్ ఆన్ కాకపోవడంతో ట్రాన్స్ఫార్మర్లు ఫీజు పోయిందని తెలుసుకొని మరమ్మతులు చేయడానికి వెళ్ళాడు, ఆ ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటంతో విద్యుత్ వైర్లు తగిలి నర్సింహప్ప అనే ఒక రైతు ప్రాణం కోల్పోయాడు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటంతోనే ఇలా జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారికి పలుమార్లు విన్నవించుకున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదని వర్షం పడితే అటువైపు వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ట్రాన్స్ఫార్మర్ ఉన్న చోటు నేల ఎటువాలుగా ఉండటంతో వర్షం పడితే వర్షపు నీరు అంతా అక్కడ చేరుతుంది కరెంట్ ఫోల్ కు సంబంధించిన స్టే వైర్ సైతం అక్కడే నీరు నిలబడే చోటే ఉండటంతో అటువైపు వెళ్లాల్సిన పెద్దలు కానీ పిల్లలు కానీ భయపడి పోవలసిన పరిస్థితి సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన ఫీజు లేదా సెక్షన్ తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రజలు భయందోలోన చెందుతున్నారు అఫీజును ఒక బాక్స్ లో లేదా దానిని చేతికి అంది ఎత్తుకంటే కొద్ది పైకి మారిస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని సందర్భంగా ఇక్కడ లైన్మెన్ అందుబాటు లేకపోవడంతో ఆ కాలనీలో నివసిస్తున్న ప్రజలే విద్యుత్ సర్వీస్ పనులు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఆ ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన ఫీజును కొద్ది పైకి మారిస్తే బాగుంటుందని ఆ కాలనీ గ్రామస్తులు తెలిపారు.



**ఏడి వివరణ :** ఈ విషయంపై ఏడిని వివరణ అడగ్గా అది చేతికంది ఎత్తులో ఉండటం వలన దాన్ని కొద్దిగా ఎత్తు ప్రదేశానికి మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని వివరణ ఇచ్చారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మిషన్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఒక ప్రకటన విడుదల చేస్తూ పుట్టపర్తి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు అలాగే వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మున్సిపాలిటీ వెనకవైపు ఉన్న ఆర్ వి జానకి రామయ్య కళ్యాణం మండపంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పురపాలక సిబ్బంది, కార్యాలయం సిబ్బంది విజయవంతం చేయాలని కోరారు.




# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నిర్మాణ మహాసభలు జయప్రదం చేయండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అక్టోబర్ 5,6,7,8 తేదీలల్లో అనంతపురములో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమర్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని స్థానిక గణే నాయక్ భవన్‌లో రాష్ట్ర నిర్మాణ మహాసభల పోస్టర్లను జిల్లా నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్,జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ రాష్ట్రలో విద్య రంగ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం పై పోరాటానికి శ్రీకారం చుట్టాలని, అందుకు ప్రణాళిక ఏర్పాటు చేయడం కోసం అనంతపురం వేదిక కాబోతుందన్నారు. అనంతపురంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నిర్మాణం మహాసభలకు రాష్ట్ర అన్ని జిల్లాల నుంచి 450 మంది ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు హాజరు అవుతున్నారన్నారని,4రోజులు ఈ నిర్మాణ మహాసభలు జరుగుతున్నాయని, ఈ సభకు రాష్ట్ర ఉన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విద్యావేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు పి సాను హాజరౌతారని తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత,జిల్లా అధ్యక్షుడు సిద్దు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,శివ జిల్లా సహాయ కార్యదర్శిలు సూర్యప్రకాష్, భీమేష్, వంశి అనంతపురం నగరం నాయకులు సోము,గణేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ప్రసాదంలో కల్తీపై సమగ్ర విచారణ జరిపించాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తిరుపతి లడ్డు ప్రసదంలో కల్తీ వివాదంపై సమగ్ర విచారణ జరిపించి నిజనిజాలు వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ నూనె వాడారని గత రెండు రోజులుగా ఎక్కడ చూసినా దేశంలో, రాష్ట్రంలోనూ అధికార,ప్రతిపక్షాల మధ్య వాగ్వావాదాలు జరుగుతుందన్నారు. దీంతో ప్రజల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి లడ్డు ప్రసాదం వివాదంలో ఏం జరిగిందో వాస్తవాలు ప్రజలకు వివరించి ముగింపు పలకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించాలి

**– ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి. సావిత్రి**

అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం దుకాణాలను నిర్వహించి ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం గనేనాయక్ భవన్‌లోని ఐద్వా జిల్లా కార్యాలయంలో ఐద్వ రాష్ట్ర కోశాధికారి సావిత్రి మాట్లాడుతూ మద్యపానం నిషేధించాలని మహిళా సంఘాలుగా దశాబ్దాల పాటు పోరాటం చేస్తున్న నేపథ్యంలో ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోగా విచ్చలవిడి మద్యపానం విక్రయాలకు తెరలేపడం దుర్మార్గంగా ఉందన్నారు. ప్రజలకు మేలు చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాణ్యమైన తక్కువ ధరకే మద్యం సరఫరా చేస్తామంటూ మద్యం పాలసీ రూపొందించి ప్రైవేట్ టెండర్లు వేయడానికి శ్రీకారం చుచ్చడం తిరిగి మరల మద్యం బాబుల ఆగడాలతో మహిళలకు రక్షణ కోల్పోయే పరిస్థితి ఎదురవుతుందన్నారు. రాష్ట్రంలో 2000 షాపులు 4000గా పెంచడానికి ప్రయత్నం చేస్తుందని మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చడం కోసం ప్రజల మానప్రాణాలు సమాజంలో పడి వేయడం సరికాదన్నారు. టెండర్ల ద్వారా కేవలం మద్యం షాపుల దరఖాస్తులకు 3000 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి లాభం వస్తుందని చూస్తుంది తప్ప తర్వాత జరిగే పర్యావసనాలు ప్రజల బాధలు భారాలు పట్టానట్లు వ్యవహరిస్తుందని ఇది సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా పార్వతీ ప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు జె సరస్వతి, ఐద్వా జిల్లా కోశాధికారి చంద్రిక, ప్రగతిశీల మహిళా సంఘం చంద్రకళ పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం జీవనాడి బీటీపీ పూర్తి చేసి రైతన్నలకు జీవం పోయండి

### - ఎమ్మెల్యే అమిలినేని

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన, సాగు, తాగు నీరు లేక రైతన్నలు, సామాన్య ప్రజ లు విలవిల్లాడి పోతున్నా రని వారిని గట్టెక్కిం చాలంటే కళ్యాణదుర్గం ప్రాంతానికి జీవనాడి అయిన భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా అందించి, నియోజకవ ర్గంలోని 114 చెరువులకు కుందుర్పి బ్రాంచ్ కేనాల్ కు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంత రైతన్నలకు జీవం పోయాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు వందల మంది రైతులతో కలసి జీడిపల్లి రిజర్వాయర్ పరిశీలనకు వచ్చిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రమానాయుడుని కలసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికలకు ముందు కళ్యాణదుర్గంలో శంఖరావం కార్యక్రమానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి కూడా భైరవానితిప్ప ప్రాజెక్టు పూర్తి చేయమని కోరగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి చేస్తామని చెప్పారని, రాష్ట్రానికి పోలవరం జీవనాడి ఎలాగో కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు కూడా బీటీపీ జీవనాడి అని తప్పకుండా



నిధులు కేటాయించి బీటీపీ పూర్తి చేసేలా చూడాలని జలవనరుల శాఖ మంత్రిని కోరారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు రాయల సీమ అభివృద్ధి పాటుపడ్డారని, నేడు చంద్రబాబు నాయుడు అదే స్ఫూర్తితో రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని హామీ ఇచ్చారు.. మాల్యాల నుంచి జీడిపల్లి వరకు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి ఇటు కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాలకు కూడా సాగు, తాగు నీటిని అందిస్తామని తెలిపారు.



## ఎమ్మెల్యే శ్రావణిని కలిసిన బీజేపీ నాయకులు గంగా రాజేశ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిని ఆదివారం అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు గంగా రాజేశ్ మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు, పుట్లూరు, శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాల్లోని పలు సమస్యలపై చర్చించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిని కలిసినట్లు యువ నాయకులు గంగా రాజేశ్ తెలిపారు.






## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**నార్పల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంనార్పల మండలంలోని చామలూరు గ్రామంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఉపాధి హామీ పథకం పనులు కింద చామలూరు గ్రామంలో 250 మీటర్ల సిసి రోడ్లు అభివృద్ధి పనులు సంబంధించిన శిలాఫలకము ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద కేసేపల్లి,దుగుమర్రి గ్రామపంచాయతీలకు 2 ట్రాక్టర్లను పంపిణీ చేశారు.ఐ.సి.డి.ఎస్ కార్యక్రమం భాగంగా నిర్వహించిన అన్న ప్రాసన కార్యక్రమంకు హాజరయ్యారు. నియోజకవర్గ రైతుల,ప్రజల సాగునీరు తాగునీరు అవసరాల కోసం 10 రోజులు ముందే హెచ్.ఎల్.సి. కెనాల్ కు నీరు విడుదల చేస్తున్నామని తెలిపారు.ఇదే చామలూరు గ్రామంలో గత ప్రభుత్వంలో కనీసం ఒక ఇటుక కూడా వేయలేదు కానీ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా 100 రోజులోన్నే కొత్త సీసీ రోడ్డు పనులకు నిధులు విడుదల చేసాం అని తెలిపారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని,కానీ ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి హర్షం చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.





## సదాశివన్ కాలనీలో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** టిడిపి యువనేత పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను ఆదివారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో టిడిపి నాయకులు వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరిటాల శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.